TGTEL/25/A3750


... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 178 నెట్‌వర్క్ ఇంచార్జ్ & మెయింటెనెన్స్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 26 మే 2026 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



### హైదరాబాద్‌లో

# ఎబోలా వైరస్ భయం

## శంషాబాద్ ఎయిర్టలో హై అలర్ట్

**హైదరాబాద్, మే 26 (నిజాయితి):**
ప్రపంచ దేశాల్ని ఎబోలా వైరస్ వణికిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే ఎబోలాను అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకరమైన పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్(ఔసూ) ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా అన్ని అంతర్జాతీయ ఎయిర్ పోర్టుల్లో మెడికల్ టీమ్ లను మోహరిస్తోంది కేంద్ర ప్రభుత్వం. వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రయాణికులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక ఇదే విషయంపై కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. దేశంలో ఇప్పటివరకూ ఒక్క ఎబోలా వైరస్ కేసు కూడా నమోదు కాలేదని వెల్లడించారు. వైరస్ వ్యాప్తిని నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇక హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టులో హై అలర్ట్ ప్రకటించారు అధికారులు. ఎబోలా వైరస్ నేపథ్యంలో ఎయిర్ పోర్టులో ప్రయాణికులకు థర్మల్ స్కానర్లు, హెల్త్ చెకప్ లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. జ్వరం, వాంతులు, బలహీనత లక్షణాలు ఉన్న అనుమానితులను ఐసోలేషన్ కు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఎబోలా కేసులు నమోదు కాలేదని.. ఎబోలా లక్షణాలు ఉన్న వ్యక్తులను కూడా ఇప్పటివరకు గుర్తించలేదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని దేశాలైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ వంటి ఎబోలా బాధిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులను శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే స్క్రీనింగ్, థర్మల్ స్కానింగ్ చేస్తూ వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విమానాశ్రయంలో డాక్టర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, ఫీల్డ్ స్టాఫ్,




పారామెడికల్ సిబ్బందితో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని అన్నారు. అత్యవసర పరిస్థితుల కోసం 108 అంబులెన్స్‌లను 24 గంటలపాటు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. అలాగే గాంధీ హాస్పిటల్ లో 10 పడకల ప్రత్యేక ఐసోలేషన్ వార్డును ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక అనుమానితుల సాంపిల్స్ టెస్ట్ చేయడం కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (చీ×ఎ), పుణేకు సాంపిల్స్ పంపించనున్నారు వైద్యులు.

## ఊరుకొండ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా రమాదేవి




**నాగర్‌కర్నూల్, మే 26 (నిజాయితి):**
తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఉమెన్స్ వీక్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా సైబర్ క్రైమ్ ఇన్చార్జిగా ఉన్న ఉమెన్ ఎస్సై రమాదేవిని ఊరుకొండ పోలీస్ స్టేషన్‌ఎస్‌హెచ్‌ఓగా పోస్టింగ్ ఇస్తూ ఉన్నతా అధికారులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ..

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందుతులు అరెస్టు

**ఖమ్మం, మే 26 (నిజాయితి):**
వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందుతులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్టు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం టేకులపల్లి వంతెన వద్ద ఎస్సై వి. రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించగా గత కొంతకాలం నుండి ఖమ్మంలో రెండు మోటార్ సైకిల్, రెండు ఆటోలు దొంగిలించినట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా 3,30,000 ఉంటుందని తెలిపారు.
ఖమ్మం బైపాస్ రోడ్ లో సిపిఐ ఆఫీస్ వద్ద ఒక మోటార్ సైకిల్ ను రెండవది ఖమ్మం బాలాజీ నగర్ లో లిటిల్ స్టార్ హాస్పిటల్ వద్ద ఒక ఆటోను, మూడోది ఖమ్మం బ్రాహ్మణ బజార్లో ఒక ఇంటి ముందు ఉన్న పల్సర్ మోటార్ సైకిల్ ను, మరియు ఖమ్మం నెహ్రూ నగర్ లో ఎంఎన్ఆర్ హాస్పిటల్ ముందు ఆగి ఉన్న ఒక ఆటోను దొంగిలించినావని నేరాన్ని అంగీకరించారని పేర్కొన్నారు.
నిందితులు ఖమ్మం పెద్ద తండాకు చెందిన ఆటో డ్రైవర్లైన సునావత్ సాయికుమార్, బానోత్ సాయికుమార్, వియం బంజరకు చెందిన రేపల్లి శ్రీను ఏరాజు ఇతని పై గతంలో కూడా ఖమ్మం ఒకటవ టౌన్ పరిధిలో రెండు దొంగతనాలు చేశాడని తెలిసిందన్నారు. రెండు ఆటోలు, రెండు మోటార్ సైకిల్ ను స్వాధీనపరచుకొని వారిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరిచినట్లు తెలిపారు.



## పాలమూరు ప్రాజెక్టు అవాంతరాల తొలగింపు



**నాగర్‌కర్నూల్, మే 26 (నిజాయితి):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి వేగవంతంగా పూర్తి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో ప్రధాన భాగమైన నార్లాపూర్ రిజర్వాయర్ పంప్‌హౌస్, ప్యాకేజీ--3 వద్ద జరుగుతున్న పనులను మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొనసాగుతున్న అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణంలో ఉన్న సమస్యలను పరిష్కరించి, అవాంతరాలను తొలగించేందుకు ప్రత్యక్షంగా ప్రాజెక్ట్ ప్రాంతాలను సందర్శిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బ్యాడ్మింటన్ లో ప్రతిభ చూపిన క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్

## పోలీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ శిక్షణతో రాణిస్తున్న పోలీస్ పిల్లలు

**ఖమ్మం, మే 26 (నిజాయితి):**
జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 23,24 తేదీల్లో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్ -11,13 జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ - 2026 సింగిల్స్, డబుల్స్ పోటీలలో ప్రతిభ చూపి 12వ యోనెక్స్- సన్‌రైజ్ తెలంగాణ రాష్ట్ర సీనియర్, సబ్-జూనియర్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్లకు అర్హత సాధించిన క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఇటీవల రాష్ట్ర డీజిపీ నూతనంగా ప్రారంభించిన పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ లో బ్యాడ్మింటన్ శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది పిల్లలు
ఇస్లావత్ కీర్తిష్, వి.నిశాంత్,ఎ.శ్రీ మేధాన్షా, (ు.మనోజ్,ఎ.రోహిత్ సీనియర్ విభాగం మరియు కోచ్ లు ) జిల్లాస్థాయి బ్యాడ్మింటన్‌లో ప్రతిభ చూపటం అభినంద నీయమన్నారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని అన్నారు. బ్యాడ్మింటన్ వంటి క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించి క్రీడల్లో రాణిస్తున్న పోలీస్ స్పోర్ట్స్ కంప్లెక్స్ ను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.



TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
నిజాలను నిర్భయంగా
ప్రజల ముందుకు తీసుకు వెళ్లే
తెలుగు దినపత్రికతో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని
జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను
వివరాలకు సంప్రదించండి
9441946907

బుధవారం
మే 27, 2026
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# బలహీనవర్గాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలి.

- బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి



**నాగర్‌కర్నూల్, మే 26 (నిజాయితి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం రోజున కలెక్టరేట్ లో డిఈఓ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ కు ఆర్ టి ఈ చట్టం ప్రకారం ఆర్ఫన్ లేదా సింగిల్ పేరెంట్ ఆర్థికంగా బలహీనవర్గాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య, ఫీజుల మినహాయింపు పుస్తకాలు, యూనిఫాం లు కల్పించాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సితారాల వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వీళ్ళు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ మరియు రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్, 2009 ప్రకారం 6 నుండి 14 సంవత్సరాల మధ్య పిల్లలకు ఉచిత మరియు తప్పనిసరి విద్య హక్కు కలదు. ఈ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లు ఆర్థికంగా బలహీన వర్గాలు, అనాధ పిల్లలు సింగిల్ పేరెంట్ పిల్లలకు కేటాయించాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో కొన్ని ప్రైవేట్ పాఠశాలు అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, ఎగ్జామ్ ఫీజు, పుస్తకాలు యూనిఫాం లు మొదలైన చార్జెస్ అని వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీని వలన పేద, సింగిల్ పేరెంట్ మరియు అనాథ పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. కాబట్టి మా యొక్క వినతిలోని డిమాండ్స్.... జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్ టి ఈ(=ఙు)25% కోటాను కచ్చితంగా అమలు చేయాలి. సింగిల్ పేరెంట్, ఆర్ఫన్, సెమి -ఆర్ఫన్ పిల్లలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, ఎగ్జామ్స్ ఫీజు, పూర్తిగా మినహాయించాలని ఆదేశాలు ఇవ్వాలి. పుస్తకాలు,యూనిఫామ్ లు అందుబాటు ధరల్లో అందే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఆర్ టిఈ హక్కులపై అవగాహన బోర్డులు ఏర్పాటు చేయించాలి. ఫీజుల పేరుతో వేధించే పాఠశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. పేద మరియు బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణ చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ను బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి మరియు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సితారాల కోరారు. ఈ సమావేశానికి మల్లేష్, రాజు, గీత, రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెల్కపల్లిలో బడిబాట సమాయత్తం



**తెల్కపల్లి, మే 26(నిజాయితి):** మంగళవారం తెలకపల్లి మండలం లో బడిబాట కార్యక్రమం పై enrollment drive కోసం లైన్ department అధికారుల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో మండల తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో బడి వయసు పిల్లలు ఒక్కరు కూడా బడి బయట ఉండకూడదు అని, బడి పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. mdo శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పంచాయతీ secretary ల ద్వారా బడి బయట పిల్లలను గుర్తించి బడిలో చేర్చుకోవడానికి ఉపాధ్యాయుల తో పాటు ప్రయత్నం చేస్తామని చెప్పారు. అంగన్వాడీ supervisor పద్మ గారు మాట్లాడుతూ మేము మా అంగన్వాడీ ఉపాధ్యాయులతో కలిసి బడిబాట లో పాల్గొని 5 సం.లు నిండిన ప్రతి ఒకరిని పాఠశాల లో చేర్చుతారని చెప్పారు. Meo శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో 5 స. లు పూర్తి చేసిన ప్రతి పిల్లలను కలిసి పాఠశాల లో చేర్పించా లని, బడి బయట ఉన్న పిల్లలను బడిలో అందరినీ చేర్చాలని, 0-15 పిల్లల డాటా తో ప్రతి habitation లో village ఎడ్యుకేషన్ registers update చేయాలని, 3-6-2026 రోజు ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సర్పంచ్ ఆధ్వర్యంలో బడిబాట గ్రామసభలు నిర్వహించి అందరి భాగస్వాములు చేసి enrollment లక్ష్యం సాధించాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్, mdo, icds supervisors, school కాంప్లెక్స్ hms, apm, అన్ని పాఠశాలల ప్రదానోపాధ్యాయు లు, అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్ లు, mrc staff పాల్గొన్నారు


# విద్యుత్ ఘాతంతో రెండు బర్రెల మృతి



**తాదూర్, మే 26 (నిజాయితి):** విద్యుత్ ఘాతానికి గురై రెండు బర్రెలు మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాదూరు మండలం యాది రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తాళ్ల యాదమ్మ రెండు బర్రెలు కొని వాటి పాలు అమ్ముకొని జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం ట్రాన్సపార్మర్ వైర్ తెగి కింద పడింది.బర్రెలు గడ్డి మేస్తుండగా ఆ కరెంట్ వైర్ తాగిలి అక్కడి కక్కడే మృతి చెందాయి. దింతో రైతు కన్నీరు మున్నీరుగా విలపించారు. సుమారు 2 లక్షల ఆస్థి నష్టం జరిగింది.ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుకుంటున్నాడు.

# పంట వ్యర్థాలు కాల్చితే కఠిన చర్యలు

## రైతులకు తెలకపల్లి వ్యవసాయ శాఖ అధికారి నర్మద హెచ్చరిక



**తెల్కపల్లి, మే 26 (నిజాయితి):** పంట వ్యర్థాలు (స్టబుల్స్) కాల్చడం చట్టరీత్యా నేరమని తెలకపల్లి మండల వ్యవసాయ అధికారి పి. నర్మద రైతులకు హెచ్చరించారు.

మొక్కజొన్న, వరి తదితర పంటల అవశేషాలను కాల్చవద్దని రైతులకు సూచిస్తూ, పంట వ్యర్థాల దహనం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. దట్టమైన పొగ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉండటంతో పాటు శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉందన్నారు.

పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలో ఉన్న సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతులు రోటవేటర్ లేదా మల్చర్ సహాయంతో పంట వ్యర్థాలను భూమిలో కలపాలని సూచించారు.

అలా చేయడం ద్వారా పంట అవశేషాలు సేంద్రియ ఎరువులుగా మారి భూసారం పెరుగుతుందని, రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా తగ్గుతాయని వ్యవసాయ శాఖ పేర్కొంది.

నిబంధనలు ఉల్లంఘించి పంట వ్యర్థాలు కాల్చితే NGT సెక్షన్లు 19, 37, 39 ప్రకారం జరిమానా లేదా జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.

రైతులు పర్యావరణ పరిరక్షణకు సహకరించి పంట అవశేషాలను శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి నర్మద పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే అడ్మిషన్ పొందే విద్యను అభ్యసించాలి ....



**బిజినపల్లి, మే 26 (నిజాయితి):** బడిబాట కార్యక్రమంలో భాగంగానంది వడ్డేమాన్ గ్రామంలో మంగళవారం నాడు బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి నిర్వహించారు. మంగళవారం గ్రామ సంత ఉన్నందున అక్కడికి వెళ్లి రచ్చ కట్ట వేదికగా ప్రభుత్వ పాఠశా లలో కల్పిస్తున్నటువంటి వసతులు సౌకర్యాలను గ్రామస్తులకు వివరించి గ్రామంలో ఉన్న పిల్లలను చేర్పించి మెరుగైన విద్యను పొందాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో అన్ని విధాల శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని,తద్వారా మెరుగైన విద్య వారు విద్యార్థులకు బోధిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి విద్యార్థి అడ్మిషన్ పొంది విద్యను ఆవసించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. మురళీమోహన్ ఆచార్యులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి,కృష్ణ కుమార్,హుస్సేన్, సతీష్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు..

# సీఎం ప్రకటించిన వేతనాల సవరణ కార్మికులకు వ్యతిరేక నిర్ణయం

– రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఏసు రత్నం



**నాగర్‌కర్నూల్, మే 26 (నిజాయితి):** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ & కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) సమావేశం మంగళవారం గుండ్ల పోచపల్లి లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి అధ్యక్షత రమేష్, యాదమ్మ నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసు రత్నం, మరియు రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి వారు హాజరై, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రసంగించారు. జూన్ 23, 24 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర మున్సిపల్ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు మరియు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి కార్మికులకు కనీస వేతనం 20 వేల రూపాయలు పెంచామని చెప్పుకోవడం హాస్యపదంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికులను మూడు భాగాలుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. అను స్కిల్డ్ కొరకరుకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కనీస వేతనం 16000 నిర్ణయించి ఐస్ కిల్డ్ కార్మికునికి 20000 రూపాయలు పెంచి అమలు చేస్తున్నమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు.విధి నిర్వహణలో మరణించిన కార్మికుల అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.30 వేల ఆర్థిక సహాయం అందించాలని, అలాగే మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలి.

అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు 15 క్యాజువల్ ,జాతీయ పండుగ సెలవులు మంజూరు చేస్తూ గత ప్రభుత్వం 2016 సంవత్సరంలో జీవోనీ గత ప్రభుత్వం జారీ చేసిన ఆ యొక్క జీవోను అమలు అమలు చేయకపోవడం మరి దారుణమని మండిపడ్డారు. ఈ సమావేశం అనంతరం నూతన కమిటీని కార్మికులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు: బి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్: బి ప్రభాకర్, ఉపాధ్యక్షులు: డి యాదమ్మ ఇంకా, పి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి వి హరినాథ్ రావు, డిప్యూటీ జర్నల్ సెక్రెటరీ: బి కిరణ్, సహే కార్యదర్శులు: ఏ శివ. డి కృష్ణ, కోశాధికారి: బి భానుచందర్, కమిటీ సభ్యులు: సావిత్రి,దశరథ్, అనిత, అశోక్, బాలేష్, ఆంజనేయులు అమృత,రజిత, శ్రీనివాస్, ఎన్నుకోబడడం జరిగింది. నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ప్రకటించడం జరిగింది కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాస్ మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
# నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక
బుధవారం
మే 27, 2026



## ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్ట్‌లను వేగవంతంగా పూర్తి చేస్తాం: మంత్రి జూపల్లి




**నాగర్‌కర్నూల్, మే 26 (నిజాయితి):** నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని, భూ సేకరణ పనులను రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

మంగళవారం నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని పాలమూరు రంగారెడ్డి వటేం 8వ ప్యాకేజ్ హౌస్ గెస్ట్ హౌస్ లో నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో కొనసాగుతున్న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల కేఎల్ఐ, డిండి, ఉమామహేశ్వరం బాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్, మార్కండేయ రిజర్వాయర్, కర్ణేతాండ్రా బాలెన్సింగ్ రిజర్వాయర్ లతో పాటు వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, భూ సేకరణ పనుల పురోగతిపై మంత్రి జూపల్లి కృష్ణారావు సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ప్రాజెక్టుల వారీగా జరుగుతున్న పనులు , భూ సేకరణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ముఖ్యంగా కాలువల నిర్మాణం, రిజర్వాయర్ల అనుబంధ పనులు, పంప్‌హౌస్‌ల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్ల కల్పన వంటి అంశాలపై చర్చించారు. ఇంకా భూ సేకరణలో పెండింగ్‌లో ఉన్న కేసులు, రైతులకు చెల్లించాల్సిన పరిహారం వంటి అంశాలను కూడా మంత్రి సమీక్షించారు.

ప్రాజెక్టుల పనులు ఆలస్యం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ప్రతి పనిని గడువులోపు పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

ముఖ్యంగా భూ సేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరించారు.

కొన్ని ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడం వల్ల నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు తెలియజేయగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్ లకు సూచించారు.

నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు ప్రధానంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతాలు కావడంతో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే వేల ఎకరాలకు నీరు అందే అవకాశం ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

దీని ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తి కూడా గణనీయంగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సాగునీటి ప్రాజెక్టు రైతుల భవిష్యత్తుకు బలమైన ఆధారమని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ఉమ్మడి జిల్లా లోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సందర్శనకు రానున్నట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లే ప్రధాన సమస్యల పరిష్కారానికి కావాల్సిన అనుమతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఇరిగేషన్ శాఖల అధికారులను ఆదేశించారు.

ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తమతమ నియోజకవర్గ పరిధిలోని ఉన్న భూ సేకరణ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల సమస్యలను మంత్రి వివరించారు

వనపర్తి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ అమరేందర్,ఇరిగేషన్ శాఖల అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలి

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**



**నాగర్‌కర్నూల్, మే 26 (నిజాయితి):** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, భీమా, నెట్టెంపాడు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా చేపట్టి ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ఉమ్మడి మహబూబ్ నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో త్రాగు, సాగునీటి లక్ష్యాలను సాధించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

మంగళవారం ఉదయం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నర్లాపూర్ వద్ద కొనసాగుతున్న పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్యాకేజీ3 పనులు, వనపర్తి జిల్లా పరిధిలోని ఏదుల రిజర్వాయర్ పంప్ హౌస్ నిర్మాణ పనులు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని వట్టెం శ్రీ వెంకటేశ్వర రిజర్వాయర్ మరియు పంప్ హౌస్ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ పర్యటనలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ కూచుకళ్ల రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. ప్రాజెక్టు ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

అనంతరం సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులు, భూ సేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులు, విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధి, పంప్ హౌస్‌ల నిర్మాణ పురోగతి తదితర అంశాలను అధికారులు మంత్రికి వివరించారు.

అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడుతూ.....,

నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాల్లో పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం తెలంగాణ రాష్ట్రానికి అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టులలో ఒకటని తెలిపారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి,నెట్టెంపాడు, బీమా, జూరాల ప్రాజెక్టుల స్థాయిలను విస్తరింపజేసి నాగర్ కర్నూల్ గద్వాల వనపర్తి అచ్చంపేట కల్వకుర్తి నియోజకవర్గాల రైతులకు నీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేయాలని సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రాజెక్టుల సందర్శన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

గత పది సంవత్సరాల కాలంలో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేస్తామని 80 వేల కోట్లు వెచ్చించి పూర్తి చేసి నీరందిస్తామని మాటలకు పరిమితమైనదని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ప్రాజెక్టుల నిర్మాణాల స్థితిగతులపై త్వరలోనే సందర్శనకు రానున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం సారధ్యంలోనే ప్రాజెక్టుల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

ప్రాజెక్టుల వద్ద పనులను పరిశీలించి అవసరమైన సలహాలను భూ సేకరణకు అడ్డంకుల్లేకుండా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అందుకు అవసరమైన ప్రణాళికలతో సిద్ధం చేసి పనుల పూర్తి చేసేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

ప్రాజెక్టులు పూర్తయితే దశాబ్దాలుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న పాలమూరు ప్రాంత రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి అవసరాలు కూడా తీర్చబడతాయని తెలిపారు.

ప్రాజెక్టు పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేసిన మంత్రి, నిర్ణీత గడువుల్లో పనులను పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించామని మంత్రి తెలిపారు.

ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మెగా రెడ్డి పాల్గొన్నారు

## జిల్లా కమిషనర్ గా కుమ్మరి రాజ్ కుమార్ నియామకం



**కొమరంబీమ్ఆసిఫాబాద్, మే 26 (నిజాయితి):** కొమురం ఆసిఫాబాద్ జిల్లా 'ది స్కౌట్/గైడ్స్ ఆర్గనైజేషన్' (ఎస్ జి ఓ ) జిల్లా కమిషనర్‌గా కుమ్మరి రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ కమిషనర్ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ నియామకానికి సంబంధించిన వివరాలను తెలంగాణ రాష్ట్ర కమిషనర్ అశోక్ రాజ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లాలో స్కౌట్ మరియు గైడ్స్ విభాగం బలోపేతానికి, విద్యార్థులలో క్రమశిక్షణ, సేవా భావాన్ని పెంపొందించడానికి కుమ్మరి రాజ్ కుమార్ కృషి చేస్తారని ఆయన ఆకాంక్షించారు. కుమ్మరి రాజ్ కుమార్ నియామకం పట్ల జిల్లాలోని పలువురు విద్యావేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ, రాష్ట్ర కమిటీలకు కుమ్మరి రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా జర్నలిస్టుల కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ తల్లికి ఘనంగా నివాళులు.



**ఓదెల, మే 26 (నిజాయితి):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా జర్నలిస్టుల కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ తల్లి చర్లపల్లి పుష్పలత ఇటీవల మరణించిన సందర్భంగా నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ హాజరై ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో బూరుగుపల్లి పుల్లారెడ్డి, పెరుమండ్ల మధులయ్య, ఐలయ్య, చర్లపల్లి రాజయ్య, చర్లపల్లి రమేష్, చర్లపల్లి అశోక్, చర్లపల్లి రాజు, సుమన్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## దహెగాం మండలం లోని వీవోఏ లు ఒంటి కాలి పై నిలబడి నిరసన.





**కొమరంబీమ్/ ఆసిఫాబాద్, మే 26 (నిజాయితి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం కేంద్రంలోని మండలసమాఖ్య కార్యాలయం ఎదుట వీవోఏ ల నిరవదిక సమ్మె 9వ రోజుకు చేరుకుందని తిరుపతి, ప్ర పూణ, రాజు కుమార్ గౌడ్, లక్ష్మి ఉజ్వలా, సకారం తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం మా డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె నిర్వహిస్తామని 20,వేలు వేతనం పెంచాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ ఆర్ సి పాలసి అమలు చేయాలని, 20లక్షలు బీమా చెయ్యాలని, ట్యాబ్, నిట్ సదుపాయాలు కల్పించాలని, వీటితో పాటు 58జీవో ను సవరణ చేయాలని కొరారు. మా డిమాండ్లు ఇచ్చేంత్సవరకు సమ్మె కొనసాగిస్తామని ప్రభుత్వం దిగి వచ్చి డిమాండ్లు ఇవ్వాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి పట్టుబడ్డ శామీర్‌పేట తహశీల్దార్ సుచరిత



**శామీర్‌పేట, మే 26 (నిజాయితి):** ఎసిబికి పట్టుబడ్డ శామీర్‌పేట తహశీల్దార్ సుచరిత శామీర్‌పేట తహశీసిల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖమంగళవారం రోజు దాడులు నిర్వహించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి రంగారెడ్డి డీఎస్పీ ఆనంద్‌కుమార్ నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. నాలా కన్వర్షన్ చేసేందుకు రూ.30 లక్షలు డిమాండ్ చేసిన తహశీల్దార్ తొలుత రూ.2 లక్షలు మంగళవారం తన డ్రైవర్ ద్వారా తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎసిబి డీఎస్పీ ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం శామీర్‌పేట మండలం ఆలియాబాద్ రెవెన్యూ పరిధిలోని 30 ఎకరాల భూమిని కొంతమంది రైతులు నాలా కన్వర్షన్‌కు దరఖాస్తు చేసుకున్నారు. భూమి నాలా కన్వర్షన్ చేయాలంటే ఎకరాకు రూ. 1 లక్ష చొప్పున ఇవ్వాలని, మొత్తం రూ. 30 లక్షలు ముట్టజెప్పాలని తహశీల్దార్ సుచరిత డిమాండ్ చేసింది. దీంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితులు వారి

సూచన మేరకు తొలుత మంగళవారం రెండు ఎకరాల భూమి నాలా కన్వర్షన్‌కు గాను రూ.2 లక్షలు తహశీల్దార్ డ్రైవర్ నాగరాజుకు ఇవ్వాలని సూచించగా ఆ డబ్బులు డ్రైవర్ నాగరాజుకు ఇస్తుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆర్డీఓ, సిబ్బందిని విచారిస్తున్నాం. ఎసిబి డీఎస్పీ లంచం తీసుకుంటూ తహశీల్దార్ పట్టుబడడంతో కేసు దర్యాప్తులో భాగంగా ఎసిబి అధికారులు తహశీల్దార్ కార్యాలయంలోని కీలక పత్రాలు, భూ అనుమతులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. తహశీల్దార్ సుచరితతో పాటు కీసర ఆర్డీఓ రాజేష్, పలువురు సిబ్బందిని విచారిస్తున్నామని తెలిపారు. ఇక్కడ లభించిన ఆధారాల ప్రకారం తహశీల్దార్ ఇంటితో పాటు వారి బంధువుల ఇళ్లల్లో సోదాలు చేయనున్నట్లు ఎసిబి డీఎస్పీ ఆనందకుమార్ తెలిపారు. నాలా కన్వర్షన్‌కు సంబంధించిన ఫిర్యాదుదారుల పేర్లు, భూమి వివరాలు, ఇతర పూర్తి వివరాలు విచారణ అనంతనరం వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

## వడ దెబ్బకు తలండి నారాయణ మృతి



**కొమరంబీమ్ఆసిఫాబాద్, మే 26 (నిజాయితి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్జిల్లా పెంచికల్ పేట్ మండలం పరిధిలోని కమ్మర్గం జీపీ లోని గుండేపల్లి గ్రామ నివాసుడు తలండి నారాయణ గిరిజనరైతు ప్రతి రోజు లాగ తునికాకు కూలి పనులకు వెళ్లి వస్తుండగా వడ దెబ్బకు మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదం నింపింది. మండుతున్న ఎండలకూలి పనులు చేస్తుండగా అస్వస్థకు గురై ప్రాణాలు కొల్పో పోయినట్లు గ్రామస్తులు తెలిపారు. జిల్లాలో ఇదివరకే తీవ్రమైన ఎండల కారణంగా వడ దెబ్బ ఘటనలు పెరుగుతున్నాయని వార్తలు వెల్లడిస్తున్నాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం తలండి నారాయణకు, భార్య ఎంకుబై, ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు, ఉన్నారని,నీరు పేద కుటుంబానికి చెందినవారని కూలి పనులు చేస్తూ జీవనోపాధి గడుపు చున్నారని,వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని తక్షణమే ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

బుధవారం, మే, 27, 2026
TGTEL/25/A3750 ... నిజమే ... నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## ఢిల్లీలో ‘అప్నాపన్’ పుస్తకావిష్కరణ.. హాజరైన మంత్రి లోకేశ్



**ఢిల్లీ, మే 26 :** ఢిల్లీలో జరిగిన ‘అప్నాపన్ మై ఎక్స్‌పీరియెన్సెస్ విత్ నరేంద్ర మోదీ’ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభి వృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ (రచించిన ఈ పుస్తకం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో (తనకు ఉన్న అనుబంధం, అనుభవాల ఆధారంగా రూపొందించారు.భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆవరణలో (మంగళవారం) ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ‘అప్నాపన్’ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ నాయకులు, పలువురు సాహితీ ప్రముకులు పాల్గొన్నారు. మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా పలువురు జాతీయ నాయకులతో సమావేశమై శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వం, వ్యక్తిత్వం, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధంపై శివరాజ్ సింగ్ చౌహాన్ తన అనుభవాలను ఈ పుస్తకంలో వివరించినట్లు కార్యక్రమంలో ప్రసంగించిన నేతలు చెప్పారు.

## ‘అక్కడ మన పిల్లలకు స్నానం చేయించగలమా’ - అధికారులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం

**తూర్పుగోదావరి:** గోదావరి నదిలో కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగారు. రెండో రోజు పర్య టనలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలి ంచారు. ఉదయాన్నే వెంకట నగరం ప్రాంతం నుంచి గోదావరి మధ్యన ఉన్న లాగూన్స్ (మడు గులు) వరకు బోటులో వెళ్లి తనిఖీ చేశారు. పేపర్ మిల్స్ యాజమాన్యం తూర్పులంకలోని ప్రత్యేక మడుగుల్లో కాలుష్యకారక నీటిని విడిచిపె డుతున్న వైనాన్ని పరిశీలించారు.ఏ మేరకు శుద్ధి చేసి అక్కడ విడిచి పెడతారు? ఆ ప్రాంత జలాల్లో ఉన్న కాలుష్యం ఎంత అన్న విషయా లను ప్రత్యక్షంగా వెళ్లి తెలుసుకున్నారు. మట్టి, నీటి నమూనాలను సేకరించి అక్కడే మొబైల్ కిట్స్ ద్వారా పరీక్షలకు జరిపించారు. కాలుష్య కారకాలు ఉన్నట్లు గుర్తించి, నిబం ధనలను పాటించనందున వెంటనే పరిశ్రమకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.మడుగుల్లో గుర్రపు డెక్క పేరుకు పోయిన తీరుపై పీసీబీ అధికారులను పవన్ ప్రశ్నించారు. పరిశ్రమలకు రాయితీలపై భూములు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే కనీసం



పర్యావరణ స్పృహ కూడా లేకపోతే ఎలా అంటూ నిలదీశారు. ఇంత కాలుష్యం విడుదల చేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్క్ ఎందుకు నోటీసులు ఇవ్వలేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆ పరిశ్రమ చెల్లించాల్సిన రూ.13 కోట్ల బకాయిలు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని ప్రశ్నించారు.అధికారులపై పవన్ కల్యాణ్ అసహనం : అధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకపోతే ప్రజలకు మేం సమాధానం చెప్పుకోవాలంటూ అధికారులపై పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి నీటినీ నదిలోకి వదిలి అక్కడ మన పిల్లల్ని స్నానం చేయించే సాహసం చేయగలమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల కాలుష్యం విషయంలో కాలుష్య నియంత్రణ నిబంధనలు అందరూ పాటించాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమలు వాటిని పాటించేలా అధికారులు పని చేయాలని, క్షేత్రస్థాయిలో మీకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ముఖ్యమంత్రితో, కేబినెట్?లో మాట్లాడి పరిష్కరిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.గోదావరిలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు : గోదావరి లో కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. సాస్కి నిధులతో చేపట్టిన రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రం నుంచి ఏ ప్రాజెక్టులకు నిధులు తీసుకురావచ్చో ప్రతిపాదనలు అడిగారు. రాజమహేంద్రవరం సమీపంలో దోబీఘాట్ కోసం మాడ్యులార్ ట్రీట్‌మెంట్‌ను నిర్మించాలని ఆదేశించారు. కాలుష్య నివారణ చర్యల కోసం రూ.100 కోట్లు పీసీబీకి ఇవ్వాలని పవన్ కోరారు. రూ.100 కోట్లతో గోదావరిలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలకు ఆదేశించారు. రాజమహేంద్రవరం సమీపంలోని కాతేరును వీఐపీ ఘాట్‌గా సిద్ధం చేయాలన్నారు. మునికూడలిని మోడల్ పుష్కరఘాట్‌గా సిద్ధం చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ నిధులతో జూన్ 25లోపు మోడల్ ఘాట్ సిద్ధం చేయాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో బయోడీగ్రే డబుల్ వస్తువులు వినియోగించాలని అధికారు లకు పవన్ కల్యాణ్ ఆదేశించారు.”పర్యావరణ పరిరక్షణ, అఖండ గోదావరి ప్రాజెక్టులో కీలకం. కాలుష్య రహితం చేయడం నా బాధ్యత. పది కోట్లమంది రానున్న దృష్ట్యా ఉదాసీనతగా వ్యవహరిస్తే ప్రజలు నన్ను క్షమించరు. ఏలూరులో నీటి కాలుష్యంతో ప్రజలు అస్వస్థతకు గురయ్యారు. పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తే చెడ్డపేరు వచ్చేది కూటమి ప్రభుత్వానికే. ఆంధ్రా పేపర్ మిల్లు ప్రభుత్వానికి రూ.13 కోట్లు బకాయిలు ఉన్నా చెల్లించలేదు. బకాయిలు చెల్లించి పరిశ్రమలు బాధ్యతగా వ్యవహరించాలి. మురుగునీరు కలిస్తే పుణ్యం కాదు, రోగాలు మాత్రం కచి తంగా వస్తాయి. గోదావరి నది కాలుష్య ంతో విలవిల్లాడుతోంది. పుష్కరాల నాటికి గోదావరిని కాలుష్య రహితంగా చేయడమే లక్ష్యం”.

## ఎబోలా వైరస్ ఎఫెక్ట్ - విజయవాడ విమానాశ్రయంలో స్క్రీనింగ్ పరీక్షలు

**విజయవాడ:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ కేసులు, మర ణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేం దుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. అందులో భాగంగా నేడు విజయవాడ అంత ర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కేంద్ర పౌర విమానయానశాఖ ఆదేశాల మేరకు విదేశీ ప్రయాణికులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నేడు (మంగళవారం) ఉదయం సింగపూర్ నుంచి తరలివచ్చిన ప్రయాణికులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది ఎబోలా వైరస్ పరీక్షలు చేపట్టారు.తొలిరోజు మొత్తం 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ సృజన తెలిపారు. ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడిం చారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల




ఆరోగ్య భద్రత కోసం విమానాశ్రయంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలతో : మరోవైపు ఎబోలా వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.ప్రధాన విమానాశ్రయాలపై నిఘా : కాంగో, ఉగాండా, సూడాన్ వంటి ఎబోలా ప్రభావిత ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ఖచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్ర యాల్లో నిఘా తీవ్రం చేశారు. ప్రత్యేక హెల్ప్ డెస్కులు, స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే లేదా అనుమానం వస్తే, అలాంటి వారిని వెంటనే ప్రత్యేక క్వారంటైన్ కేంద్రాలకు తరలించి వైద్యం అందించను న్నారు.ఏపీలోని ప్రధాన ఓడరేవుల అధికారులు కూడా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారిపై కూడా ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య అధికారులకు మంత్రి సత్యకుమార్ ఇప్పటికే ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.ఎబోలా వైరస్ లక్షణాలు : ఎబోలా వైరస్ గబ్బిలాల నుంచి మనషులకు సోకుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ సోకిన వారిలో కనిపిస్తాయి.

## ఈసారి మహానాడు గిన్నిస్ బుక్ లో ఎక్కబోతోంది



**అమరావతి, మే 26 :** తెలుగుదేశం పార్టీ ఈసారి నిర్వహించే మహానాడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కబోతోందని టీడీపీ ఏపీ అధ్య క్షుడు పల్లా శ్రీనివాసరావు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే మహానాడుతో అనుసంధానం కాబోతున్నాం ని పేర్కొన్నారు. (మంగళవారం) మంగళ గిరిలోని టీడీపీ కార్యాలయంలో మహానాడు ఏర్పాట్లని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివా సరావు మాట్లాడారు. ఇప్పటివరకు 1851 క్లస్టర్లతో సాంకేతికంగా మ్యాపింగ్, అనుస ంధానం పూర్తయిందని తెలిపారు. మిగతా 24 క్లస్టర్లలో నెట్ కవరేజ్ లేకపోవడంతో వారందరిని మండల కేంద్రాలకు తీసుకువచ్చి మహానాడులో పాల్గొనే విధంగా చేస్తున్నామని వివరించారు.రెండు రోజుల్లో 20 తీర్మానాలపై చర్చ..మొత్తం 20 తీర్మానాలు రెండు రోజుల్లో పూర్తిచేస్తున్నామని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈ తీర్మానాలపై రెండు రోజుల్లో 65 నుంచి 80 మంది వరకు మాట్లాడుతారని చెప్పారు. మహిళలే కేంద్రంగా ఈసారి మహానాడు జరగనుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు వస్తాయని చెప్పారు. ఏపీలో అభివృద్ధికి, సంక్షేమానికి అడ్డుపడటం, రాజధాని అమరావతి, పోలవరంపై జగన్ అండ్ కో చేసే కుట్రలపై మాట్లాడతామని అన్నారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలపై కూడా మహానాడులో చర్చిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసీపీ వ్యవహరిస్తున్న తీరును కూడా ప్రజలకు బాధ్యత తమపై ఉందని తెలిపారు. మహానా డులో జగన్ అండ్ కో ప్రజా వ్యతిరేక చర్యలపై చర్చించడంతో పాటు తీర్మానం కూడా చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాజకీయ తీర్మానం కూడా ఉంటుందని వివరించారు.

## ఏపీ వైద్య ఆరోగ్యశాఖలో మార్పులు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. వైద్య విద్యా విభాగం డీఎంఈగా డాక్టర్ విష్ణువర్ధన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో పదోన్నతి పొందిన 15 మంది ఏడీఎంఈ లకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించింది.ఇక రాష్ట్రం లోని పలు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుప త్రుల్లో కూడా కొత్త నియామకాలు చేపట్టింది. నలుగురు కొత్త ప్రిన్సిపల్స్‌తో పాటు తొమ్మిది మంది కొత్త సూపరింటెండెంట్‌లను ప్రభుత్వం నియమించింది. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ రఘునందన్‌ను నియమించగా, కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా డాక్టర్ పి. ఉషాకిరణ్‌కు బాధ్యతలు అప్పగించింది. ఈ మార్పులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపినట్లు సమాచారం.

## బాగా పనిచేస్తే ప్రశంసలు - నిర్లక్ష్యం వహిస్తే ఓరియంటేషన్ క్లాసులు

: సాంకేతిక పరిజ్ఞానం అందరికీ పూర్తిగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో నిబంధనల పేరుతో ఫైళ్లను నిలిపివేయడం ఆమోదయోగ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలన వేగాన్ని పెంచే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్‌టీజీఎస్) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అధికారుల వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పనుల్లో అధికారులు చురుకుగా పని చేయాలని నిర్ణయించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ



చేశారు.ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం : సేవలు ప్రజలకు మరింత వేగంగా చేరేలా కాలం చెల్లిన ప్రభుత్వ నిబంధనలను సవరించడానికి తక్షణమే ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశిం చారు. బాగా పనిచేసే అధికారులను ప్రశంసిస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఓరియెంటేషన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి నియమించిన నోడల్ అధికా రుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏడాదిలోగా రెవెన్యూ సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిందని అయితే ఆ సమయం ఇప్పటికే గడిచిపోయిందని ఆయన అధికారులకు గుర్తు చేశారు.సైబర్ నేరాలను అరిక ట్టడానికి పటిష్టమైన వ్యవస్థ : ముఖ్యంగా కుటుంబ కలహాల కారణంగా నిలిచిపోయిన భూ వివాదాలను మానవతా దృక్పథంతో కౌన్సెలింగ్ అందించడం ద్వారా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రాలు పొందడానికి విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇకపై ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ధృవీకరణ పత్రాలను వారు నేరుగా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా నిబంధనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు.


## బాంబులు లేకుండా మీరు ఏనాడైనా బయటకు వచ్చారా

**కడప, మే 26 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో రాజారెడ్డి అరాచకం సృష్టించారని ధ్వజమెత్తారు. అధికారం కోసం హత్యలు చేసిన చరిత్ర వైఎస్ కుటుంబానిదని ఆరోపించారు. అధికారం కోసం హత్యలు.. ఆధిపత్యం కోసం కుట్రలు చేశారని ఆగ్రహించారు. గనుల కోసం ఎంతోమందిని చంపేశారని ఆక్షేపించారు. (మంగళవారం) కడప టీడీపీ కార్యాలయంలో మీడియాతో రాంగోపాల్‌రెడ్డి మాట్లాడారు. బలవంతంగా మైన్స్‌ను స్వాధీనం చేసుకున్నారని రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు.వైఎస్ కుటుంబం ఎన్నో అరాచకాలు చేసింది..వైఎస్ కుటుంబం నెత్తుటి కూడు తింటోందని




రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. ‘అధికారాన్ని అడ్డుపెట్టుకుని కేసుల నుంచి తప్పించుకున్నారు. వైఎస్ కుటుంబం ఎన్నో అరాచకాలు చేసింది. ఎదురు తిరిగిన ఎవరినీ వైఎస్ కుటుంబం వదిలిపెట్టలేదు. హత్యలు చేసి.. స్వాతంత్ర్య సమరయో ధులమని చెప్పుకుంటారా?. రాజారెడ్డి బ్రిటిష్ సైన్యం కోసం పనిచేయడం వాస్తవం కాదా..?. అప్పటి మద్రాస్‌లో బాంబు ఘటన తర్వాత రాజారెడ్డి పారిపోయి రాలేదా?. బ్రిటిష్ సైన్యం కోసం పనిచేసి దేశ భక్తులమని చెప్పుకుంటారా?. నరసయ్య హత్య విషయంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని మావోయిస్టులు చంపాలని చూడలేదా?. సచివాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డిపై కాల్పులు జరపలేదా?. దేశ ద్రోహులుగా మీరు పనిచేసింది వాస్తవం కాదా?. అమాయకులను కాదా?. వ్యవస్థలను మ్యానేజ్ చేసింది మీరా? మేమా?. జగన్ ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి.. మనిషిగా మారాలి. మీతో మొదలైన హత్యా రాజకీయాలు.. మీతోనే ముగుస్తాయి’ అని రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

## ఈసారి ‘మహిళా శక్తి’ థీమ్‌తో మహానాడు.



**అమరావతి, మే 26:** రాష్ట్ర, దేశ పరిస్థితుల దృష్ట్యా ఈసారి మహానాడును అట్టహాసంగా కాకుండా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్స్ ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. జూమ్ యాప్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1870 క్లస్టర్లలో ఒకేసారి ఈ కార్యక్రమం నిర్వహించడం ఒక రికార్డుగా నిలవబోతోందని అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ‘గత 23-24 నెలల పరిపాలనలో యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 17,000 నుంచి 18,000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం’..‘గ్రూప్ 4, ఎస్ఐ, 5 వేల కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. చదువు మధ్యలో ఆపేసిన వారికి.. స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి బ్యాంకు సపోర్టుతో రుణాలు అందిస్తున్నాము. ఈసారి మహానాడు ‘మహిళా శక్తి’ థీమ్ మీద జరుగబోతోంది. దీని ముఖ్య ఉద్దేశం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే. డ్వాక్రా మహిళలకు ఎటువంటి హామీ లేకుండా 10 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాము. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాము’..

TGTEL/25/A3750 ... నిజమే ... https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

# 'ఇండో-పసిఫిక్ భద్రత కోసం కలిసి పనిచేద్దాం'- క్వాడ్ కూటమికి జైశంకర్ పిలుపు



**న్యూ ఢిల్లీ :** భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల కూటమి అయిన క్వాడ్ () విదేశాంగ మంత్రుల సమావేశం మంగళవారం దిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ నేతృత్వం వహించగా, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మొతేగి పాల్గొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఆర్థిక సహకారం, సరఫరా వ్యవస్థల బలోపేతం, కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది.సమావేశ ప్రారంభంలో మాట్లాడిన జైశంకర్, ఇండో-పసిఫిక్ ప్రాంతం ప్రపంచ వృద్ధికి, స్థిరత్వానికి ప్రధాన చోదకశక్తిగా కొనసాగాలని ఆకాంక్షిం చారు. సముద్ర భద్రత, ఆర్థిక స్వావలంబన, వ్యూహాత్మక నమ్మకాన్ని పెంపొందించడంలో క్వాడ్ దేశాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సరఫరా వ్యవస్థల్లో స్థిరత్వం, కనెక్టివిటీ అవరోధాలు, తయారీ రంగంలో కేంద్రీకరణ, కీలక మౌలిక సదుపాయాల లోపా లను పరిష్కరించడానికి భాగస్వామ్య దేశాలు మరింత లోతైన సహకారం పెంచుకోవాలని పిలుపునిచ్చారు."ప్రపంచ స్థాయిలో సరఫరా వ్యవస్థల బలోపేతం, కనెక్టివిటీ సమస్యలు, వనరుల కేంద్రీకరణ, మౌలిక సదుపాయాల్లో లోపాల వంటి సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ అంశాలన్నీ కొత్త భాగస్వామ్యా లకు దారి తీస్తాయి" అని జైశంకర్ పేర్కొన్నారు. విశ్వ సనీయ, పారదర్శక భాగస్వా మ్యాల ద్వారానే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. క్వాడ్ దేశాలు సముద్ర ప్రజాస్వామ్యాలు, బహుళత్వ సమాజాలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలుగా ఒకే విధమైన బాధ్యతను పంచుకుంటున్నాయని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛాయుత, అందరికీ అందుబాటులో ఉండే ఇండో-పసిఫిక్ కోసం కలిసి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత కొన్ని నెలలుగా సముద్ర భద్రత, కీలక సాంకేతికతలు, ఆర్థిక స్థిరత్వం, విపత్తు సహాయక చర్యల వంటి రంగాల్లో క్వాడ్ దేశాల మధ్య సహకారం మరింత ముందుకు సాగిందన్నారు.కార్యాచరణ దిశగా అడుగులు వేస్తున్న వ్యూహాత్మక భాగస్వామ్యంగా! అమెరికా విదేశా ంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, క్వాడ్ ఇప్పుడు కేవలం చర్చల వేదికగానే కాకుం డా కార్యాచరణ దిశగా అడుగులు వేస్తున్న వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారుతోం దన్నారు. ఇంధన భద్రత, సరఫరా వ్యవస్థలు, కీలక ఖనిజాలు, సముద్ర రవాణా స్వేచ్ఛ వంటి అంశాల్లో క్వాడ్ పాత్ర మరింత కీలకమవు తోందని తెలిపారు. ఇటీవల ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకున్న పరిణామాలు క్వాడ్ ప్రాధాన్యాన్ని మరింత పెంచాయని పేర్కొన్నారు. తాను అమెరికా విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పాల్గొన్న తొలి సమావేశం క్వాడ్‌దేనని రూబియో గుర్తుచేశారు. అది ఈ కూటమిపట్ల అమెరికా నిబద్ధతను స్పష్టం చేసిందన్నారు. దిల్లీలో నిర్వహించిన ఈ సమావే శానికి భారత్ ఆతిథ్యం ఇవ్వడాన్ని ఆయన అభినందించారు. ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ మాట్లాడుతూ, ఇండో- పసిఫిక్ ప్రాంతంలో దేశాల సార్వభౌమ నిర్ణయాధి కారాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛాయుత, స్థిరమైన, సంపన్నమైన ఇండో-పసిఫిక్ కోసం క్వాడ్ దేశాలు కలిసి పనిచేస్తాయని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ఈ ప్రాంత రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిట్సు మొతేగి మాట్లాడుతూ, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ లక్ష్య సాధనలో క్వాడ్ ఒక ముఖ్య వేదికగా నిలుస్తోందన్నారు. ఇండో-పసిఫిక్ దేశాలు ఆర్థిక భద్రత, వ్యూహాత్మక సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్వాడ్ దేశాల మధ్య సహకాంాన్ని మరింత వేగవంతం చేయడంపై ఈ సమావేశంలో స్పష్టమైన చర్చలు జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశం గత ఏడాది జూలైలో వాషింగ్టన్‌లో జరిగిన క్వాడ్ సమావేశానికి కొనసాగింపుగా భావిస్తున్నారు. సముద్ర భద్రత, కీలక సాంకేతికతలు, వాతావరణ మార్పుల ప్రభావం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతీయ భద్రతా సవాళ్లపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇటీవల ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు, సముద్ర సరిహద్దుల వివాదాలు, వాణిజ్య ఒత్తిళ్లు పెరుగుతున్న నేపథ్యంలో క్వాడ్ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రాంతీయ స్థిరత్వం, సరఫరా వ్యవస్థల భద్రత, స్వేచ్ఛాయుత సముద్ర రవాణాపై క్వాడ్ దేశాలు మరింత దృష్టి సారిస్తున్నాయి.

# నాయకత్వ మార్పుపై అధిష్ఠానం సమన్లు.. ఢిల్లీలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్



**న్యూఢిల్లీ:** కర్ణాటకలో నాయకత్వ మార్పు అవకాశాలపై ఊహాగానాల నేపథ్యంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఆయన డిప్యూటీ డీకే శివకుమార్ ఢిల్లీ చేరుకున్నారు. పార్టీ అధిష్ఠానం సైతం నాయ కత్వ మార్పుపై ఇంతవరకూ పెదవి విప్పనప్పటికీ దీనిపై చర్చించేందుకు సీనియర్ నేతలిద్దరినీ ఢిల్లీకి రావాల్సిందిగా పిలిచింది. ఈ అంశాన్ని పరిష్కరించి, పార్టీలో ఇరు వర్గాల మధ్య అంతర్గాత పోరుకు తెరదించాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు పార్టీ వర్గాల సమాచారం.అధిష్ఠానం పిలుపు మేరకు ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయానికి నేతలిద్దరూ మంగళవారంనాడు చేరుకున్నారు. అయితే కార్యాలయం వెలుపల మీడియా ముందు చర్చల అంశంపై నాయకులిరువురూ పెదవి విప్పలేదు. నాయకత్వ మార్పు అవకాశాలపై సిద్ధరామయ్యను అడిగినప్పుడు 'ఆ మాట ఎప్పుడూ వినిపిస్తూనే ఉంది కదా' అంటూ సమాధానం దాటవేశారు. కొద్దికాలంలో కర్ణాటక రాజకీయాల్లో తలెత్తిన ప్రతిష్టంభనకు తెరదించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా ఇందిరా భవన్‌కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సన్నిహితులుగా పేరున్న సతీష్ జార్కిహోలి, జి.పరమేశ్వర, హెచ్‌సీ మహదేవప్ప సహా పలువురు మంత్రులు హస్తినకు చేరుకోవడంతో నాయకత్వ మార్పు అంశం మరోసారి ఊపందుకుంది.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మే 20వ తేదీతో మూడేళ్ల పాలన పూర్తి చేసుకోవడంతో నాయకత్వ మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. పార్టీ నాయకత్వం ఢిల్లీకి తనను ఆహ్వానించిందని, అయితే ఎజెండా తెలియదని సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ సోమవారంనాడు ధ్రువీకరించారు. 'మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు సమావేశం ఉంది. సబ్జెక్ట్ ఏమిటనేది తెలియదు. కేసీ వేణుగోపాల్ ఫోను చేసి తేదీ, సమయం చెప్పారు' అని వెల్లడించారు. తనను పిలిస్తే ఢిల్లీ వెళ్తానని తొలుత చెప్పిన డీకే శివకుమార్ సైతం ఆ తర్వాత ఢిల్లీకి వెళ్తున్నట్టు ధ్రువీకరించారు. నాయకత్వ మార్పుపై అడిగినప్పుడు 'దాని గురించి తెలియదు, దానిపై వ్యాఖ్యానించలేను. అది నాపని కాదు' అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు.కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అధికారం పంపకాలపై ముఖ్యమంత్రి ఎన్నికకు ముందే ఒక అవగాహన ఉందని నేతలు చెబుతున్నారు. అయితే సిద్ధరామయ్య ఆ వాదనలను తోసిపుచ్చారు.

# స్కూళ్లు, ఆలయాల సమీపంలో మద్యం దుకాణలపై నిషేధం.. సువేందు అధికారి



**కోల్‌కతా:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి మంగళవారంనాడు పలు సంక్షేమ, నియంత్రణ చర్యలను ప్రకటించారు. విద్యాసంస్థలు, ఆలయాలకు ఒక కిలోమీటర్ దూరంలోపు మద్యం దుకాణాలపై నిషేధం విధించారు. మహిళలకు ప్రతినెలా ఆర్థిక సాయం, రాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీపై చేపలతో కూడిన భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్టు ప్రకటించారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను సువేందు అధికారి వివరిస్తూ, స్కూళ్లు, కాలేజీలు, ఆలయాలకు కిలోమీటరు దూరంలోపు మద్యం దుకాణాలను అనుమతించమని చెప్పారు. అన్నపూర్ణ యోజన కింద అర్హులైన మహిళలకు రూ.3,000 ఆర్థికసాయం అందించనున్నామని, మే 27 నుంచి అప్లికేషన్లను సెక్రటేరియట్ నుంచి జారీ చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని అంచనా వేస్తున్నారురూ.5కే చేపల కూరతో భోజనంరాష్ట్రవ్యాప్తంగా సబ్సిడీతో క్యాంటిన్లు ఏర్పాటు చేయనున్నామని, రూ.5కే చేపలతో కూడిన భోజనం అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. ఇందుకోసం 400 క్యాంటిన్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ నుంచి వేరుచేస్తూ ప్రత్యేక ఆయుష్ శాఖను పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. జిల్లాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ముఖ్యమంత్రి మంగళవారంనాడు అధికారులతో సమీక్షా సమావేశం జరిపారు.

# సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు- సీఎన్‌జీ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్

**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్' అంటూ వ్యగ్యాస్త్రాలు సంధించింది.15 రోజుల్లో నాలుగసారిదిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ.2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ.83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ.2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ.1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. "ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝులిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ.2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ.6 పెరిగింది" అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది.సామాన్య



ప్రయాణికులపై ప్రభావందిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం దిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది. విమర్శలను ఖండిం చిన కేంద్రంసీఎన్‌జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమా సియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచము రు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కేంద్రానికి సుమారు రూ.14 వేల కోట్ల పన్ను ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు.గత 12 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం : మనీశ్ తివారీకాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుపడుతూ, బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? ఇటీవల ప్రస్తావించిన ఇంధనం, ఎరువులు, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సంక్షోభాలపై స్పందించిన తివారీ గత 12 ఏళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసమే దీనికి కారణమని పేర్కొన్నా రు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన విమర్శ లు చేశారు. దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటం పెరిగిందని తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో 88 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. దిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.102.12కి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎరువుల దిగుమతుల ఖర్చు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 18 బిలియన్ డాలర్లకు చేరిందని, 2013-14లో ఇది కేవలం 6.58 బిలియన్ డాలర్లే అని పేర్కొన్నారు. విదేశీ మారకపు విలువ విషయంలో కూడా రూపాయి బలహీనపడిందని, 2014 మే 16న ఒక డాలర్ విలువ రూ.58.50 ఉండగా ప్రస్తుతం అది రూ.95.32కు చేరిందని వివరించారు.

# భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్



**న్యూ ఢిల్లీ :** వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్-అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.
ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, "వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్-అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్‌వర్క్‌పై సంతకాలు చేస్తున్నాము" అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యక మని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్?, ప్రాసెసింగ్ లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్ కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. "ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభ రితమైన సప్లై చైన్‌లను బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఫైనాన్సింగ్ (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకో వడానికి మాకు సహాయపడుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. దిల్లీ-వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. "ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం" అని పేర్కొన్నారు.ఇరుదేశాలకు లాభమే! అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్?కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. "గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా-భారత్? వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం" అని అన్నారు. భారత్?, అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

# అన్నాడీఎంకేలో ఆగని తిరుగుబాటు.. మరో ఎమ్మెల్యే రాజీనామా



**చెన్నై:** అన్నాడీఎంకేకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి మరో ఎమ్మెల్యే మంగళవారంనాడు రాజీనామా చేశారు. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేయగా, అంబసముద్ర ఎమ్మెల్యే డాక్టర్ ఎసాక్కీ సుబయా తాజాగా తన రాజీనామా పత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ ప్రభాకర్‌కు సమర్పించారు. తొలుత నిబంధనలకు అనుగుణంగా లేదని ఆయన రాజీనామాను స్పీకర్ తోసిపుచ్చారు. దాంతో టైపింగ్ చేసిన లేఖకు బదులుగా లిఖిత పూర్వక రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు సుబయా సమర్పించడంతో స్పీకర్ అనుమతించారు. ముఖ్యమంత్రి విజయ్ టీవీకేలో సుబయా చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.ఈనెల 13న అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా మాజీ మంత్రులు సీవీ షణ్ముగం, ఎస్.పి.వేలుమణి సారథ్యంలోని పలువురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు పార్టీ విప్‌ను ధిక్కరించి టీవీకే ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేశారు. వీరిలో సుబయా కూడా ఉన్నారు. ఇప్పటికే షణ్ముగం, వేలుమణి వర్గంలోని ముగ్గురు ఎమ్మెల్యేలు మరగతం కుమరవేల్, పి.సత్యభామ, ఎస్.జయకుమార్ అన్నాడీఎంకేకు రాజీనామా చేశారు. ఆ వెంటనే టీవీకే నేత, మంత్రి ఆధవ్ అర్జున్ సమక్షంలో ఆ పార్టీలో చేరిపోయారు. ఇది జరిగిన కొద్ది గంటలకే సుబయా సైతం అన్నాడీఎంకే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. ముందుగా రాజీనామా చేసిన ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల నుంచే టీవీకే టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నాయని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# అమెరికా డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చేశాం



**ఇరాన్:** అమెరికా కు చెందిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ ను కూల్చివేసినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంలోకి ప్రవేశించిన అమెరికా ఆర్‌క్యూ-4 డ్రోన్, ఫీ-35 యుద్ధ విమానంపై కూడా కాల్పులు జరిపినట్లు తెలిపింది. టెహ్రాన్ లోని పలు ప్రాంతాలపై అమెరికా తీవ్రమైన దాడులు చేసిన నేపథ్యంలో ఈ తరహాలో తిప్పికొట్టినట్లు పేర్కొన్నది. అమెరికా చేసే ఏ కాల్పుల విరమణ ఉల్లంఘనకైనా ప్రతీకారం తీర్చుకునే చట్టబద్ధమైన హక్కు తమకు ఉందని ఐఆర్‌జీసీ వెల్లడించింది. ట్రంప్ సైనిక చర్యను తిరిగి ప్రారంభిస్తే.. పశ్చిమాసియా లోని అమెరికా స్థావరాలు, సైనిక బల గాలపై మరిన్ని ఆశ్చర్యకరమైన దాడులు చేస్తామని హెచ్చరించింది.ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ అమెరికాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. శాంతి జరుగుతుండగా అమె రికా దాడులు చేయడాన్ని ఏ మాత్రం సహించబోమని అన్నారు. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని, ఇకపై పశ్చిమాసియాలో అమెరికా బేస్‌లకు ఎక్కడా సురక్షిత ప్రదేశం ఉండదని హెచ్చరించారు. అమెరికా, ఇజ్రాయెల్‌లను నాశనం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. .

# ట్రంప్ 'ఇజ్రాయెల్' షరతుకు పాకిస్తాన్ నో!

**ఇస్లామాబాద్/వాషింగ్టన్, మే 26:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొచ్చిన సరికొత్త దౌత్యపరమైన ఒత్తిడికి లొంగే ప్రసక్తే లేదని పాకిస్తాన్ తెగేసి చెప్పింది. ఇరాన్ దౌత్యపరమైన శాంతి ఒప్పందంలో భాగంగా.. పాకిస్తాన్ కూడా ఇజ్రాయెల్‌తో అధికారికంగా సంబంధాలను పునరుద్ధరించే 'అబ్రహం అకార్డ్స్' )పై సంతకం చేయాలంటూ ట్రంప్ విధించిన షరతును పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పూర్తిగా తోసిపుచ్చారు. తమ దేశ మౌలిక సిద్ధాంతాలు, విదేశాంగ విధానంలో రాజీ పడేది లేదని స్పష్టం



చేశారు.అసలు ఏం జరిగింది? (ట్రంప్ కొత్త షరతు):ఇరాన్ వివాదానికి ముగింపు పలికేందుకు దౌత్యపరమైన చర్చలు తుది దశకు చేరుకున్న తరుణంలో డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఒక అనూహ్యమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. ఈ చర్చల్లో భాగస్వామ్య దేశాలుగా ఉన్న సౌదీ అరేబియా, ఖతార్, టర్కీలతో పాటు పాకిస్తాన్ కూడా 'అబ్రహం అకార్డ్స్' లో చేరడం తప్పనిసరి అని ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌ను గుర్తించి, ఆ దేశంతో దౌత్య సంబంధాలు పెట్టుకోవాలనేది ఈ ఒప్పంద ముఖ్య ఉద్దేశం.పాకిస్తాన్ ఎందుకు తిరస్కరించింది?ట్రంప్ ప్రతిపాదనపై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పందిస్తూ.. 'మా ప్రాథమిక సిద్ధాంతాలతో విభేదించే ఎలాంటి ఒప్పందంలోనూ పాకిస్తాన్ చేరదు. రోజుకో మాట మార్చే (ఇజ్రాయెల్) వాళ్లతో కలిసి కూర్చోవడం మాకు సాధ్యం కాదు' అని వ్యాఖ్యానించారు. కాగా, పాస్‌పోర్ట్ పాలసీ మేరకు పాకిస్తాన్ తన 78 ఏళ్ల చరిత్రలో ఇజ్రాయెల్‌ను ఎప్పుడూ గుర్తించలేదు. పాక్ పౌరులు ఇజ్రాయెల్ వెళ్లకుండా పాస్‌పోర్ట్‌పై ప్రత్యేకంగా నిబంధన కూడా ఉంది. ఈ నేపథ్యంలో 1967 పూర్వపు సరిహద్దుల ప్రకారం స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడేంతవరకూ ఇజ్రాయెల్‌ను గుర్తించే ప్రసక్తే లేదని పాక్ విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

బుధవారం, మే 27, 2026

TGTEL/25/A3750 ... నిజమే ...

నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# మంగళవారం రాహుకాలంలో దుర్గా పూజ చేస్తే రాహు దోషాలు తొలగుతాయా? - 9 వారాలు చేస్తే రాహు, కుజ దోషాలు దూరం!



హిందూ సంప్రదాయం ప్రకారం మంగళవారం ఆంజనేయ స్వామి, సుబ్రహ్మణ్య స్వామి ఆరాధనకు విశిష్టమైనది. అలాగే అంగారక దోష నివారణ పూజలకు, నాగ సర్ప దోష నివారణ పూజలకు కూడా మంగళవారం ప్రధానమైనది. అయితే దేవి భాగవతం ప్రకారం మంగళవారం ప్రత్యేకమైన సమయంలో దుర్గాదేవిని పూజించడం వలన కూడా గ్రహ దోషాలు తొలగుతాయని తెలుస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం దుర్గాదేవిని ఏ సమయంలో పూజించాలి? ఎలా పూజించాలి? అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

రాహు దోషాలు తొలగించే దుర్గా పూజ

నవగ్రహాలలో రాహు కేతువులు పాపగ్రహాలని అంటారు. అయితే రాహువుకు శరీరమంతా విషమైతే, తోకలో మాత్రం అమృతం ఉంటుందట! అందుకే సాధారణంగా మంగళ, శుక్రవారాల్లో దుర్గాదేవిని భక్తి శ్రద్ధలతో పూజించి కోరిన కోరికలు నెరవేరాలని సంకల్పించుకుంటారు. వివాహం కాని వారు వివాహ ప్రాప్తి కోసం, వివాహితులైతే దీర్ఘ సుమంగళీ తనం కోసం, సంతానం లేనివారు సంతాన ప్రాప్తి కోసం దుర్గాదేవిని రాహుకాలంలో పూజించాలని దేవీ భాగవతం చెబుతోంది. ముఖ్యంగా దుర్గాదేవి రాహుకాల పూజలకు శీఘ్రంగా అనుగ్రహిస్తుందని అంట ారు. వారంలో మంగళవారం, శుక్రవారం ఈ రెండు రోజుల్లో దుర్గా పూజ చేయడం ద్వారా కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

మంగళవారం పూజ ప్రత్యేకం ఎందుకంటే?

దుర్గాదేవి రాహుకాల పూజకు మంగళ, శుక్రవారాలు శ్రేష్ఠమైనప్పటికీ మంగళవారం రాహుకాల పూజకు ప్రత్యేక విశిష్టత ఉంది. ముఖ్యంగా రాహు దోషాలు నివృత్తి కావాలంటే మంగళవారం రోజున రాహుకాలంలో దుర్గాదేవిని స్మరిస్తూ పూజ చేయాలని జ్యోతిష్య శాస్త్ర పండితులు అంటున్నారు.

దుర్గా పూజకి ఈ రోజులు ప్రత్యేకం

దుర్గాదేవి శ్రీకృష్ణుడికి సోదరి కావడంతో విష్ణు అవతార తిథులైన అష్టమి, నవమి తిథుల్లోనూ అమ్మవారిని పూజించడం విశేష ఫలితాలను ఇస్తుంది. ఇంకా అమ్మవారిని అమావాస్య, పౌర్ణమి, మంగళ, శుక్ర, ఆదివారాల్లో పూజించడం బాధలు తొలగిపోతాయని అంటారు.

రాహు దోషం తొలగిపోవాలంటే!


రాహు గ్రహానికి, దుర్గాదేవికి ఓ సంబంధం ఉంది. రాహు గ్రహానికి అధిదేవత దుర్గాదేవి. అందుచేత రాహు కాలంలోనే దుర్గా పూజ చేయడం శ్రేష్టం. ముఖ్యంగా మంగళవారం రాహుకాల పూజ దుర్గాదేవికి విశిష్టమైనది. మంగళవారం మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 4:30 గంటల లోపు దుర్గాదేవిని పూజించినట్లైతే అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తవుతాయని విశ్వాసం.

రాహుకాల పూజ ఎలా చేయాలి?

అనారోగ్య సమస్యలు, ఈతి బాధలు, రుణ బాధలు, వివాహంలో ఆటంకాలు, సంతానలేమి వంటి సమస్యల కోసం మంగళవారం దుర్గాదేవికి రాహుకాలం పూజ చేసేవారు సూర్యోదయంతో నిద్రలేచి తలారా స్నానం చేసి ఇంట్లో నిత్యపూజలు యధావిధిగా పూర్తి చేసుకోవాలి. ఈ రోజు సాయంత్రం వరకు ఉపవాసం ఉండాలి.దుర్గాదేవి ఆలయంలో పూజమధ్యాహ్నం 3:00 గంటలకు దుర్గాదేవి ఆలయానికి చేరుకోవాలి. సాధారణంగా దుర్గాదేవి ఆలయాలు ఈ రాహుకాల పూజల కోసమే ఈ సమయంలో తెరచి ఉంటాయని చేసుకుని నమస్కరించుకోవాలి. దుర్గాదేవికి ఎదురుగా ఒక ప్రదేశంలో నీళ్లు చల్లి వరి పిండి, పసుపు, కుంకుమతో ముగ్గు వేయాలి. అనంతరం ముగ్గులో ఎర్రని పువ్వులు ఉంచాలి. ఒక నిమ్మపండు సగంగా కోసి, అందులోని నిమ్మరసాన్ని పిండేసి, నిమ్మపండు తొక్కను వెనుకకు ప్రమిదల్లా తిప్పి, అందులో ఆవు నెయ్యి పోసి ఐదు వత్తులతో దీపం వెలిగించాలి. ఈ విధంగా రెండు నిమ్మకాయ రెండు భాగాల్లోనూ వత్తులు వేసి దీపాలు వెలిగించాలి. ఈ దీపాలు అమ్మవారి వైపుకు ఉండేలా వెలిగించాలి. అనంతరం అక్కడే కూర్చుని దుర్గాదేవి అష్టోత్తరం, దుర్గాస్తుతి పారాయణ చేయాలి. వెలుగుతున్న దీపాలను అమ్మవారి స్వరూపంగా భావించి రెండు అరటిపండ్లు నైవేద్యంగా సమర్పించి ధూపం చూపించి, మంగళ హారతి ఇచ్చి నమస్కరించుకోవాలి. దుర్గాదేవికి అర్చననిమ్మకాయల దీపారాధన పూర్తయ్యాక దుర్గాదేవికి అర్చన చేయించుకోవాలి. అయితే ఈ అర్చన అమ్మవారి పేరు మీదే చేయించాలి. పూజ పూర్తయ్యాక అమ్మవారికి మూడు సార్లు ప్రదక్షిణ చేసుకుని నమస్కరించుకోవాలి. దుర్గా పూజ తర్వాత నవగ్రహాలకు ప్రదక్షిణలు చేయకూడదు.ఇంట్లో పూజదుర్గాదేవి ఆలయం నుంచి ఇంటికి తిరిగి వచ్చాక పూజగదిలో నెయ్యి దీపం వెలిగించి ఐదు అగరవత్తులు, కర్పూరంతో పూజ చేయాలి. ఇలా తొమ్మిది వారాల పాటు దుర్గాదేవిని పూజిస్తే, రాహు దోషాలు, కుజ దోషాలు పటాపంచలవుతాయని పండితులు చెప్తున్నారు. శాక్తేయ సంప్రదాయం ప్రకారం దుర్గాదేవికి ప్రీతికరమైన ఈ రాహుకాల పూజతో మనం కూడా సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ దుర్గాయై నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# శ్రీ చక్రం ఆకారంలో "దేవీ ఆలయం" - మహిళలే "పూజారులు"!

ఏదైనా దేవాలయానికి వెళ్లినా అక్కడ పురుషులే పూజారులుగా ఉంటారు. వాళ్లే అన్ని రకాల పూజలు నిర్వహిస్తారు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం మహిళలు అర్చకులుగా మారి పూజాదికాలు నిర్వహిస్తారు. వీరితో పాటు రైతులూ ఉంటారు. పైగా ఈ దేవాలయాన్ని శ్రీ చక్రం ఆకారంలో నిర్మించడం విశేషం. అంతేకాకుండా ఈ ఆలయం వెనుక మరికొన్ని ఆసక్తికరమైన అంశాలూ ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.



పైన చెప్పిన వివరాలు అన్నీ దేవీపురం క్షేత్రం ప్రత్యేకతలు. త్రిపురసుందరి కోరి మరీ కట్టించుకున్న మహిమాన్వితమైన క్షేత్రం. దాదాపు 10 ఎకరాల్లో నిర్మించిన ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం దేవీపురంలో ఉంది. ఈ ఆలయాన్ని మహామేరు శ్రీ చక్రం ఆకారంలో నిర్మించారు. అంతేకాకుండా 108 అడుగుల ఎత్తు, 108 అడుగుల వెడల్పు, 9 ఆవరణలతో మూడు అంతస్తుల్లో ఈ గుడి ఉంటుంది. గర్భాలయంలో కొలువైన మూలమూర్తి.. సహస్రాక్షి రాజరాజేశ్వరిగా పూజలు అందుకుంటుంది. రాజరాజేశ్వరి దేవితో పాటు 108 దేవతల విగ్రహాలను ఉపాలయాల్లో ప్రతిష్ఠించారు. కులమతాలకు అతీతంగా ఎవరైనా దర్శించుకునేలా నిర్మించిన ఈ ఆలయం నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథనం ఉందిఎవరు నిర్మించారు: ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో అణుశాస్త్రవేత్తగా పని చేసేవారు డా. ప్రహ్లాద శాస్త్రి. అమ్మవారి భక్తుడు కావడంతో నిత్యం ధ్యానం చేసేవారు. అయితే ఇలానే ఓసారి ధ్యానంలో ఉన్నప్పుడు తన కోసం ఓ గుడి నిర్మించమని త్రిపురసుందరీదేవి ఆయన్ని ఆదేశించిందట. దాంతో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి.. సొంతూరు వైజాగ్?కు చేరుకుని అమ్మవారి ఉపాసకుడిగా,మృతానంద స్వామిగా మారారు. అలా మొదటగా 1985లో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారట. అయితే అది పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సమయం పట్టిందంట. ఆలయ నిర్మాణానికి తగిన చోటును వెతుకుతూ ఇక్కడ తవ్విన సమయంలో అగ్నిలో కాల్చిన గుర్తులున్న పంచలోహ శ్రీచక్ర మహామేరువు కనిపించిందట. దీని గతచరిత్ర పరిశోధిస్తే.. ఈ ప్రాంతంలో దాదాపు 250 సంవత్సరాల క్రితం గొప్ప యాగం జరిగినట్లుగా, అది పూర్తికాగానే ఆ శ్రీచక్ర మహామేరువును భూమిలో నిక్షిప్తం చేసినట్లుగా తెలిసిందట. దీంతో ఆ శ్రీచక్రాన్ని ఆధారంగా చేసుకునే ఇక్కడ ఆలయాన్ని రూపొందించారని ప్రశస్తి.కులమతాలకు అతీతంగా: ఇక్కడ పూజారులు ఎవరూ ఉండరు. స్థానిక రైతులు, మహిళలు మాత్రమే శ్రీ కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందనివిద్యా పూజా విధానాన్ని నేర్చుకుని ఇక్కడ అర్చకులుగా వ్యవహరిస్తున్నారు. రైతులకు తొలి ప్రాధాన్యం ఇచ్చే ఈ ఆలయంలో ఎవరైనా పూజారులుగా పనిచేయొచ్చని అంటారు ఆలయ నిర్వాహకులు. ఇంకా.. శివాలయంలో ఒకేసారి 1000 మంది కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందని భక్తుల నమ్మకం. ఇక మహాశివరాత్రి, కార్తికమాసం, దేవీనవరాత్రుల సమయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచీ భక్తులు ఈ క్షేత్రానికి వస్తుంటారు.

అమ్మాయిల కోసం గురుకుల పాఠశాల: కేవలం ఆలయం మాత్రమే కాకుండా శ్రీ విద్యా ట్రస్టు నేతృత్వంలో అమ్మాయిల కోసం "అమృతకన్య" అనే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. ఔత్సాహికులకు చదువుతోపాటు అమ్మవారి సాధనపట్ల కూడా అవగాహన కల్పిస్తారు. అదే విధంగా మహిళలకు పలు అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు అందించి, ఆదాయబాట పట్టేలానూ ప్రోత్సహిస్తున్నారు.

ఎలా చేరుకోవాలి: ఈ ఆలయం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని దేవీపురంలో ఉంది. కాబట్టి రైలు ద్వారా రావాలనుకునే భక్తులు అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో దిగి అక్కడి నుంచి బస్సులు, ప్రైవేట్? వాహనాల ద్వారా గుడి వద్దకు చేరుకోవచ్చు. రైల్వే స్టేషన్? నుంచి దేవాలయానికి 12 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది.

# ప్రపంచ నవ్వుల దినోత్సవం" - నవ్వకపోవడంతో ఏం కోల్పోతున్నారో తెలుసా?



"నవ్వడం యోగమో కాదో తెలియదుగానీ.. నవ్వకపోవడం మాత్రం ఖచ్చితంగా రోగమే"! అవును మరి, మనస్ఫూర్తిగా నవ్వితే మెదడులో మన మనసుకు నచ్చిన దోస్తులాంటి బీటా-ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి. బ్రెయిన్?ను ప్రెషర్?లోకి నెట్టే కార్టిసాల్, ఎపినెఫ్రిన్ వంటి ఎనిమీ హార్మోన్స్ తగ్గిపోతాయి. ఫస్ట్ ఇవి రెండూ జరిగితే చాలు, రోజంతా మనస్సు హాయిగా ఉంటుంది. ఇక ఆ తర్వాత అన్నీ లాభాలే అంటే నమ్మాల్సిందే.మరి, ఇంతకీ మీలోని ఆ మనిషి "మర మనిషి"లా ఎందుకు మారిపోతున్నాడట? కేవలం టాస్క్? యాక్సెప్టెడ్?, టాస్క్? కంప్లీటెడ్ అని పలకడానికి మాత్రమే పెదాలను వాడుతూ.. ఎలాంటి ఫీలింగ్స్ లేని రోబో వెర్షన్?లా ఎందుకు బిహేవ్? చేస్తున్నాడట? ఈ పరిస్థితి లాంగ్? టైమ్?లో ఎలాంటి సమస్యలను.. కాదు కాదు, ఎంతటి ముప్పును తెచ్చి పెడుతుందో ఆ మనిషి కాస్తైనా ఐడియా ఉందా?? మనసులోకి బందిపోట్ల తీరుగా చొరబడే నెగెటివ్ థాట్స్?ను.. ఒఆ మనిషికి తెలుసంటనా..? లేదంటనా?? సరే, ఇప్పటిదాకా జరిగిందేదో జరిగిపోయింది. ఇవాళ "ప్రపంచ నవ్వుల దినోత్సవం". ప్రతి ఏటా మే ఫస్ట్ సండేను ఇలా స్నంత వరకూ టాస్క్ ఉంటుంది. ఇంకా చెప్పాలంటే జీవించి ఉన్నంత వరకూ ఏదో ఒక టాస్క్? రన్? అవుతూనే ఉంటుంది. దానికి నవ్వడాన్ని ఆపడం ఎందుకు? ఇవి రెండూ వేర్వేరు విషయాలు కదా! మీకు తెలుసా? సీరియస్?గా, మానసిక ఒత్తిడితో పనిచేయడం కన్నా, ఆహ్లాదకర వాతావరణంలో పనిచేస్తే ఔట్? పుట్? క్వాలిటీగా వస్తుందని రీసెర్చ్?లు చెబుతున్నాయి. సంతోషంగా పనిచేసే ఉద్యోగులు ఇతరులకన్నా 13% ఎక్కువ రిజల్ట్? తెస్తున్నారని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన "సైద్ బిజినెస్ స్కూల్" రీసెర్చ్ వెల్లడించింది. సో.. నీ టాస్క్? పర్ఫెక్ట్?గా కంప్లీట్? కావడానికి కూడా నువ్వు నవ్వాలంట గురూ!చైన్ లింక్..ఇక నీ పర్సనల్?, ఫ్యామిలీ, రిలేషన్స్.. వీటన్నింటినీ బలంగా లింక్? చేసే అత్యంత బలమైన గొలుసు ఏదైనా ఉందంటే, చెబితే నమ్మవుగానీ అది నీ నవ్వేనట! ముఖంలో చిరునవ్వుతో కనిపించే వారిని చూస్తే ఎదుటివారికి ఒక రిలాక్సేషన్? ఫీల్? కలుగుతుందట. అప్రయత్నంగా వారి పెదాలపైనా ఒక స్పార్క్? జనరేట్? అవుతుందట. కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు దాదాపు 30 ఏళ్ల పాటు నిర్వహించిన లాంగిట్యూడినల్ అధ్యయనం ప్రకారం.. మనస్ఫూర్తిగా నవ్వుతూ కనిపించే వారు ఇతరులతో పోలిస్తే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తేల్చింది. నవ్వేవారు అందరికీ నచ్చేస్తారు. అందరికీ లవబుల్? అయిపోతారట. అంతే మరి.. ఎక్కడ చూసినా రాళ్లు కుప్పలు తెప్పలు. రత్నాలు మాత్రమే అక్కడక్కడా! పక్కవాళ్లు కూడా పట్టుకుంటారు.. కాస్త జారనివ్వు బాసూ!

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!

'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా – ఈ పనులతో మీ బ్రెయిన్ షార్ప్‌గా పనిచేస్తుందట!

జ్ఞాపకాలు పదేపదే గుర్తుకొస్తూ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసే అరుదైన ఆప్తులు. జ్ఞాపకశక్తిని కలిగి ఉండటం ఓ అరుదైన వరం. అదే లేకుంటే మన జీవితానికి ఎలాంటి విలువ లేదు. వ్యక్తి సామాజిక, భావోద్వేగ స్పందనల్లో, అర్థవంతమై పనితీరుల్లో జ్ఞాపకశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. మరి ఇంతటి శక్తి సాధనం మన బ్రెయిన్?లో ఎలా పనిచేస్తుంది? ఎప్పుడో జరిగిన సంఘటనల్ని సైతం ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటుంది? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!జ్ఞాపకాలు 3 రకాలు :సెన్సువల్ మెమొరీ : దీన్నే ఇంద్రియ జ్ఞానం లేదా షార్ట్ టర్మ్ మెమొరీ అని కూడా అనొచ్చు. కొన్ని మిల్లీసెకన్లు మాత్రం ఇది ఉంటుంది. వాసన, శబ్దాలు, దృశ్యాలు లాంటి వాటిని అర్థం చేసుకునేంత సేపు మాత్రమే ఈ జ్ఞాపకం పనిచేస్తుంది. కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మం నుంచి వచ్చే సమాచారాన్ని మెదడులోని ఐదు ఇంద్రియా జ్ఞాన ప్రాంతాలు ప్రాసెస్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వర్కింగ్ మెమొరీ : మెదడులోని సమాచారాన్ని కొద్ది సేపు మాత్రమే తాత్కాలికంగా గుర్తుంచుకుని, దాన్ని ఉపయోగించడానికి సహాయపడే మానసిక వ్యవస్థ ఇది. ఎలాగంటే, ఓ వ్యక్తి చెప్పిన మొబైల్ నంబరు లేదా చిరుమానాను రాసే వరకు గుర్తుంచుకుంటంది. ఇది బలహీనంగా ఉంటే చదవడం, నేర్చుకోవడం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.లాంగ్ టర్మ్ మెమొరీ : జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, అలవాట్లు, నైపుణ్యాలు, సమాచారం, అనుభవాలు, వాస్తవాలు, భావోద్వేగ అనుబంధాలు లాంటి వాటిని బ్రెయిన్?లో సుదీర్ఘకాలం నిక్షిప్తం చేసే సామర్థ్యం దీనిది. అపరిమితమైన సమాచారాన్ని ఇది భద్రపరుస్తుందంటున్నారు నిపుణులు. జ్ఞాపకాల్ని స్టోరేజ్ చేయడం, అవసరమైనప్పుడు రీకాల్ చేసుకోవడం దీని విధులని పేర్కొంటున్నారు.మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా? – అయితో పోషకాహర లోపం ఉన్నట్టేనట!వర్కింగ్ మెమొరీ పరిమితం : మనం ఎంత సమర్థంగా చదవగలం, గుర్తుంచు కోగలం అన్న దానిని వర్కింగ్ మెమొరీ నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన అలవాట్లను మార్చుకోవడం, కొన్ని రకాల సులభతర పద్ధతుల్ని అలవరచుకోవడం ద్వారా వర్కింగ్, దీర్ఘకాల జ్ఞాపకాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అంటున్నారు.ఫోన్లకు దూరంగా జరగండి : స్మార్ట్?ఫోన్లు మీ వర్కింగ్ మెమొరీ సామర్థ్యాన్ని తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందట. చివరికి ఫోన్ మీకు దగ్గరలో ఉన్నా, సైలెంట్ మోడ్?లో పెట్టినా, జ్ఞాపకశక్తిని అందుకునే సామర్థ్యాన్ని హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, మనకు తెలియకుండానే మెదడు స్మార్ట్?ఫోన్లు వైపు లాగుతుంటుంది. కనీసం నోటిఫికేషన్లు అయినా చూద్దామనే భావన మనసులో కలుగుతూ ఉంటుంది. కాబట్టి, ఒక అంశంపై దృష్టి సారించాలనుకున్నప్పుడు ఫోన్?ను దగ్గరలో లేకుండా చూసుకోవాలి.మెదడుతో పరుగులు వద్దు : చదువు, ఉద్యోగం,



ఉద్వేగాల ఒత్తిడి మన బ్రెయిన్?లోని జ్ఞాపకశక్తి జాగాను చాలా వరకు కబ్జా చేస్తాయి. ఏ విషయంలోనైనా మీరు ఆందోళన చెందుతున్నా, పరుగులు తీసే ఆలోచనలతో పక్కదోవ పడుతున్నా, వర్కింగ్ మెమొరీని చాలా వరకు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆలోచనల్ని అదుపులో పెట్టుకోవడం, సేదతీరడం లాంటి సాధనాల ద్వారా క్రియాశీలక జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకోవచ్చంటున్నారు. యోగా, ధ్యానం, బ్రీతింగ్ టెక్నిక్?లు దీనికి సహాయపడతాయట. ముక్కు ద్వారా లోతైనా శ్వాస తీసుకొని, కొద్ది సేపు ఆపి, నోటి ద్వారా నెమ్మదిగా గాలి వదలడం లాంటి సాధనాలు చేయొచ్చు. ఇలా 5 నిమిషాల పాటు పునరావృతం చేసినట్లయితే నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి, అభ్యసన అవకాశాలు మెరుగుపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

చంకింగ్?ను (విభజన) పాటించండి : పెద్ద సమాచారం లేదా డేటాను చిన్నచిన్న అర్థవంతమైన ముక్కలుగా విభజించి సులభంగా గుర్తు పెట్టుకునే, ప్రాసెస్ చేసే ప్రక్రియను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. ఎలాగంటే, కొన్ని ఫోన్ నంబర్లు లేదా జాబితాలు/పదాల్ని గుర్తు పెట్టుకోవాలనుకోండి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి గ్రూపులుగా మెదడులో భద్రపరచుకుంటే, వాటిని జ్ఞాప్తికి తెచ్చుకోవడం ఈజీ అవుతుంది. ఈ క్రమంలో స్టేజీ ఎక్కి ఒక ప్రజంటేషన్ ఇవ్వాలన్నా ఇదే పద్ధతిని పాటిస్తే, మీరు చెప్పే ముఖ్యమైన పాయింట్లు వినే వారికి చక్కగా అర్థమవుతాయి. అర్థవంతమైన సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో విభజించే విధానాన్ని అలవరచుకోవడం ఇక్కడ చాలా కీలకం. దీనివల్ల బ్రెయిన్?పై భారం తగ్గి సునాయసంగా జ్ఞాపకం చేసుకోగలుగుతామట.తిరిగి పొందడం అలవరుచుకోండి : ఒక విషయాన్ని నేర్చుకున్న తర్వాత దాన్ని ఎంత త్వరగా మరిచిపోతామో 19వ శతాబ్దంలో జర్మనీ మానసిక శాస్త్రవేత్త హెర్మన్ ఎబింగాస్ (ఆధారాలతో రుజువు చేశారు. మనం నేర్చుకున్న విషయాల్లో కొన్నింటిని కనీసం 30 నిముషాల్లోపే, దాదాపు సగభాగం వరకు మరిచిపోతామని ఆయన శాస్త్రీయంగా నిరూపించారు. మిగిలిన వాటిని మరుసటి రోజుకు మరిచిపోతామని పేర్కొన్నారు. స్వల్ప సమయంలో ఎక్కువ విషయాన్ని నేర్చుకోవాలనుకున్నప్పుడు ఒకసారి విన్న, చూసిన, నేర్చుకున్న దానిని తిరిగి పొందడం ద్వారా సాధన చేయాలన్నారు. నోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి బదులుగా వాటిని పక్కనబెట్టి, ముఖ్యమైన భావనల్ని మననం చేసుకోవడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. నోట్స్ చూడకుండా, మీరు ఒక విషయాన్ని వేరొకరికి బోధిస్తున్నట్లుగా, చురుకుగా బిగ్గరగా అంటూ ఉండమని సూచిస్తున్నారుమధ్యలో విరామం తీసుకోండి : ఒకేసారి మొత్తం చదవకండి. విషయాన్ని దీర్ఘకాలికంగా గుర్తుంచుకోవడం కోసం, మధ్యనోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి మధ్యలో విరామం తీసుకుంటూ రివిజన్ చేయండి. దీనివల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. కొత్త విషయాన్ని నేర్చుకున్న 2 రోజులు, 7 రోజులు, చివరగా 30 రోజుల తర్వాత రివిజన్ చేయండి. ఈ రోజు, రేపు, ఎల్లుండి చదివి, 7వ రోజున ఆ విషయం గుర్తుందో లేదా తనిఖీ చేయడానికి పేపర్ లేదా కంప్యూటర్?పై రాయండి.సరిగా నిద్రపోండి : గాఢ నిద్రలో జ్ఞాపకాలు స్థిరపడతాయంటున్నారు నిపుణులు. క్రమబద్ధమైన నిద్రవేళలు జ్ఞాపక శక్తి పెరుగుదలకు దోహదపడతాయని సూచిస్తున్నారు.వ్యాయామం : ఏరోబిక్ వ్యాయామం మెదడుకు రక్త ప్రసరణను పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొంటున్నారు.జ్ఞాపకం అనేది కేవలం మేధస్సుకు సంబంధించిన విషయం ఒక్కటే కాదని, అది వ్యూహానికి సంబంధించిందని తెలియజేస్తున్నారు. మన జీవన విధానంలో, చదువులో, పనిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే జ్ఞాపక శక్తిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## కోహ్లీ కాదంట.. ఐపీఎల్ బెస్ట్ ఓపెనర్ ఆ బడిత పూజ మాస్టారేనంట




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) వేదికగా ఎంతో మంది స్టార్ బ్యాటర్లు ఓపెనర్లుగా వచ్చి అద్భుతాలు సృష్టించారు. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగి పరుగుల వరద పారించిన విరాట్ కోహ్లీ రికార్డులు అసాధారణమైనవి. అయితే ప్రస్తుత ఫామ్, దూకుడు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆకాశ్ చోప్రా ఒక ప్రత్యేక విశ్లేషణ చేశారు. లీగ్‌లో అత్యంత ప్రమాదకరమైన, అత్యుత్తమ ఓపెనర్ రేసులో విరాట్ కోహ్లీ కంటే యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఎంతో మెరుగ్గా ఉన్నాడని ఆయన అభిప్రాయపడ్డాడు. పవర్‌ప్లేను పూర్తిగా వాడుకుంటూ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే విధానంలో వైభవ్ ప్రత్యేక శైలిని కలిగి ఉన్నాడని కొనియాడాడు.

వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకత ఇదే..

క్రీజులోకి వచ్చిన మొదటి బంతి నుంచే భారీ షాట్లతో విరుచుకుపడడం వైభవ్ ప్రత్యేకత అని చోప్రా విశ్లేషించాడు. ఆధునిక టీ20 క్రికెట్‌కు కావాల్సిన అసలైన దూకుడు ఈ యువ ఆటగాడిలో మెండుగా ఉందని, బౌలర్ ఎవరనేది చూడకుండా మైదానం నలుమూలలా షాట్లు ఆడగల సామర్థ్యం అతనికి ఉందని ప్రశంసించాడు. విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్ నిర్మించడానికి కొంత సమయం తీసుకుంటాడని, కానీ వైభవ్ మాత్రం పవర్‌ప్లేలోనే మ్యాచ్‌ను మలుపు తిప్పగలడని చోప్రా వివరించాడు. ఈ దూకుడే అతడిని లీగ్‌లోనే అత్యంత ప్రమాదకరమైన ఓపెనర్‌గా నిలబెట్టిందని స్పష్టం చేశాడు.విరాట్ కోహ్లీ శైలి వేరు.. కానీ!నిస్సందేహంగా విరాట్ కోహ్లీ ఒక లెజెండ్ అని, ఐపీఎల్‌లో ఓపెనర్‌గా అతడు సాధించిన శతాబ్దాలు, పరుగులు ఎవరికీ సాధ్యం కానివని ఆకాశ్ చోప్రా అంగీకరించాడు. అయితే, ప్రస్తుతం టీ20 ఫార్మాట్ వేగంగా మారిపోతోందని, ఇన్నింగ్స్ ఆరంభంలోనే అత్యధిక స్ట్రైక్ రేట్‌తో పరుగులు రాబట్టే ఓపెనర్ల అవసరం జట్లకు ఎక్కువగా ఉందని చెప్పుకొచ్చాడు. ఈ కోణంలో చూసినప్పుడు కోహ్లీ క్లాస్ బ్యాటింగ్‌తో పోలిస్తే, వైభవ్ చూపిస్తున్న మాస్ డిస్ట్రక్షన్ జట్లకు భారీ స్కోర్లు అందించడానికి ఎక్కువగా ఉపయోగపడుతుందని తన విశ్లేషణలో పేర్కొన్నాడు.ఎవడ్రా నువ్వు.. 25 సిక్సర్లు, 21 ఫోర్లతో 295 రన్స్‌తో బీభత్సంక్రికెట్ విశ్లేషణల్లో ఎప్పుడూ భిన్నమైన అంచనాలు వేసే ఆకాశ్ చోప్రా, ఈసారి కోహ్లీని పక్కనపెట్టి వైభవ్‌ను ఉత్తమ ఓపెనర్‌గా ఎంచుకోవడం అభిమానుల్లో పెద్ద చర్చకే దారితీసింది. అనుభవం వర్సెస్ యువ రక్తం అనే ఈ సమీకరణంలో రాబోయే రోజుల్లో వైభవ్ ఏ మేరకు రాణిస్తాడో, కింగ్ కోహ్లీ తన బ్యాట్‌తో వీటికి ఎలాంటి సమాధానం ఇస్తాడో చూడాలి.ఆకాశ్ చోప్రా ఎందుకు వైభవ్ వైపు మొగ్గు చూపాడంటే..? విరాట్ కోహ్లీ కెరీర్ స్ట్రైక్ రేట్ 134-138

# ఒక్క మాటతో ఇచ్చిపడేసిన సూర్యకుమార్ యాదవ్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ ప్రయాణం నిరాశాజనకంగా ముగిసిన వేళ, తన ఫామ్, గాయంపై వస్తున్న పుకార్లకు టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గట్టి సమాధానమిచ్చాడు. తాను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నానని స్పష్టం చేస్తూ, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను కొట్టిపారేసినా.. రాబోయే రోజుల్లో భారత జట్టులో అతని స్థానంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి.ముంబై ఓటమి.. సూర్య ఫామ్‌లోకి వచ్చినా తప్పని నిరాశ..



రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో ఓడిపోవడంతో ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2026 సీజన్ ముగిసింది. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబైకి ఈ సీజన్ అస్సలు కలిసిరాలేదు. దానికి ప్రధాన కారణం స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ కోల్పోవడమే. ఈ సీజన్‌లో ఆడిన 13 ఇన్నింగ్స్‌ల్లో సూర్య కేవలం 20.77 సగటుతో 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, రాజస్థాన్ రాయల్స్‌పై జరిగిన ఆఖరి మ్యాచ్‌లో 42 బంతుల్లో 60 పరుగులు చేసి ఫామ్‌లోకి రావడం ఒక్కటే ముంబైకి కాస్త ఉపశమనం కలిగించే అంశం.గాయం పుకార్లపై సూర్యకుమార్ ఘాటు స్పందన..

సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ వైఫల్యాల నేపథ్యంలో, అతడు మణికట్టు గాయంతో బాధపడుతున్నాడని, అందుకే మునుపటిలా షాట్లు ఆడలేకపోతున్నాడనే వార్తలు సామాజిక మాధ్యమాల్లో దావానంలా వ్యాపించాయి. ఈ ప్రచారంపై సూర్య తీవ్రంగా స్పందించాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్లతో మాట్లాడుతూ తప్పుడు ప్రచారాలు చేసేవారిపై మండిపడ్డాడు.ఎవడ్రా నువ్వు.. 25 సిక్సర్లు, 21 ఫోర్లతో 295 రన్స్‌తో బీభత్సం"నా మణికట్టు గాయం గురించి మాట్లాడుతున్న వారు పెద్ద ఫిజియోలైనా అయి ఉండాలి లేదా వారికి అసలు క్రికెట్ గురించైనా తెలిసి ఉండాలి. నిజంగానే నాకు మణికట్టు సమస్య ఉంటే, నేను మైదానంలోనూ, నెట్స్‌లోనూ ఆడే ఫ్లిక్ షాట్లు అస్సలు ఆడలేను. నా ఆట పూర్తిగా చేతులు, కళ్ల సమన్వయం (హ్యాండ్-ఐ కోఆర్డినేషన్) మీద ఆధారపడి ఉంటుంది. రాజస్థాన్ మ్యాచ్‌లో నేను ఆడిన షాట్లే నేను ఎంత ఫిట్‌గా ఉన్నానో చెప్పడానికి నిదర్శనం" అని సూర్యకుమార్ స్పష్టం చేశాడు.టీమిండియా భవిష్యత్తుపై సందిగ్ధత.. శ్రేయస్ అయ్యర్ చేతికి పగ్గాలు?సూర్యకుమార్ తన ఫిట్‌నెస్‌పై క్లారిటీ ఇచ్చినప్పటికీ, భారత జట్టులో అతని భవిష్యత్తు మాత్రం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం 35 ఏళ్ల వయసున్న సూర్య, ఫామ్ కోల్పోవడం సెలెక్టర్లను ఆలోచనలో పడేసింది. రాబోయే టీ20 ప్రపంచకప్ సైకిల్ కోసం జట్టును సిద్ధం చేయాలని భావిస్తున్న సెలెక్టర్లు, సూర్య స్థానంలో శ్రేయస్ అయ్యర్‌కు టీ20 జట్టు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలని చూస్తున్నట్లు సమాచారం. ఐపీఎల్‌లో రాణించి తన కెప్టెన్సీ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలనుకున్న సూర్యకు ఈ సీజన్ పెద్ద ఎదురుదెబ్బ అనే చెప్పాలి.రాబోయే పర్యటనల్లో సూర్యకు చోటు దక్కేనా? ఐపీఎల్ ముగిసిన వెంటనే భారత జట్టు ఐర్లాండ్, ఇంగ్లాండ్ దేశాల్లో పర్యటించనుంది. అక్కడ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లు ఆడనుంది. యువ ఆటగాళ్లను పరీక్షించడానికి సెలెక్టర్లకు ఇది మంచి అవకాశం. ఈ నేపథ్యంలో, సూర్యకుమార్ యాదవ్‌కు 'విశ్రాంతి' అనే నెపంతో జట్టుకు దూరం పెట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే, సూర్య కెరీర్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చు. ప్రస్తుత కోచ్

## ఐపీఎల్ హిస్టరీలోనే మోస్ట్ డేంజరస్ ఆరెంజ్ క్యాప్ వార్




ఐపీఎల్ 2026 సీజన్‌లో అదిరిపోయే ఆదివారం ముగిసింది. ఒకే రోజు జరిగిన రెండు ఉత్కంఠభరిత మ్యాచుల్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 30 పరుగుల తేడాతో ఓడించగా, మరో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ కేకేఆర్‌పై 40 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ రెండు కీలక మ్యాచ్‌లు ముగియడంతో ఐపీఎల్ 2026 లీగ్ దశకు అధికారికంగా తెరపడింది. మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు కంప్లీట్ కావడంతో ఇప్పుడు అందరి దృష్టి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లకు ఇచ్చే ఆరెంజ్ క్యాప్ రేసుపై పడింది. ఆదివారం నాటి ప్రదర్శనలతో ఈ లిస్టులో టాప్-10 పొజిషన్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి.ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడిన కేఎల్ రాహుల్ కేకేఆర్‌పై ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 30 బంతుల్లోనే 5 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 200 స్ట్రైక్ రేట్‌తో 60 పరుగులు సాధించాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆరెంజ్ క్యాప్ రేసులో రాహుల్ ఒక్కసారిగా పైకి దూసుకొచ్చాడు. అయితే మరో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. 6 బంతులు ఎదుర్కొని కేవలం 4 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. దీనివల్ల ఆరెంజ్ క్యాప్ లిస్టులో వైభవ్ సూర్యవంశీని వెనక్కి నెట్టి కేఎల్ రాహుల్ నాలుగో స్థానానికి చేరుకోగా, వైభవ్ ఐదో స్థానానికి పడిపోయాడు. దురదృష్ట వశాత్తూ రాహుల్ టీమ్ ప్లేఆఫ్స్ రేసు నుంచి ముందే తప్పుకోవడంతో అతని ఐపీఎల్ 2026 ప్రయాణం ఇక్కడితోనే ఎండ్ అయిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ లీడర్‌బోర్డులో గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్ సాయి సుదర్శన్ టాప్‌లో దూసుకుపోతున్నా డు. అతను 14 మ్యాచ్‌లలో 49.08 సగటుతో, దాదాపు 158 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 638 పరుగులు చేసి మొదటి స్థానంలో ఉన్నాడు. అతని వెనుకే గుజరాత్ కెప్టెన్ శుభమన్ గిల్ 13 ఇన్నింగ్స్‌ల్లో 616 పరుగులతో రెండో స్థానంలో గట్టి పోటీ ఇస్తున్నాడు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ 14 మ్యాచ్‌ల్లో 50.50 సూపర్ యావరేజ్‌తో 606 పరుగులు చేసి మూడో స్థానంలో ఉన్నాడు. కేఎల్ రాహుల్ 593 పరుగులతో నాల్గో స్థానంలో, వైభవ్ సూర్యవంశీ 583 పరుగులతో ఐదో స్థానంలో లీగ్ స్టేజ్‌ను ఫినిష్ చేశారు. ఇందులో వైభవ్ ఏకంగా 53 సిక్సర్లు కొట్టి అత్యధిక సిక్సర్ల వీరుడిగా నిలవడం విశేషం.ఇక టాప్-10 లోని మిగతా స్థానాల విషయానికి వస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ఇషాన్ కిషన్ 14 మ్యాచ్‌ల్లో 569 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ 13 ఇన్నింగ్స్‌ల్లో 563 పరుగులతో ఏడో స్థానంలో నిలిచాడు. హైదరాబాద్ మరో ఓపెనర్ అభిషేక్ శర్మ

## ఆధార్ కార్డు వినియోగించేవారికి బిగ్ అలర్ట్




ఆధార్ కార్డు ఉన్నవారికి బిగ్ అలర్ట్. యూఐడీఏఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంఆధార్ యాప్‌ను పూర్తిగా నిలిపివేసింది. యాప్ సేవలను పూర్తిస్థాయిలో నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి కొత్త ఆధార్ యాప్‌ను మాత్రమే ఉపయోగించాలని సూచించింది. కొత్త ఆధార్ యాప్ అందరూ వాడాలని యూఐడీఏఐ సిఫార్సు చేసింది. కొత్త యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించింది. కేంద్రం గత ఏడాది డిసెంబర్‌లో ఆధార్ కొత్త యాప్‌ను ప్రారంభించింది. ఆ యాప్‌లో అన్నీ సేవలు అందుబటులో ఉన్నాయి. దీంతో ఎంఆధార్ యాప్ సేవలను నిలిపివేశారు.కొత్త ఆధార్ యాప్"ఎంఆధార్ యాప్‌త్వరలోనిలిపివేయబడుతోంది. ఇప్పుడు కొత్త ఆధార్ యాప్‌తో మరింత స్మార్ట్, వేగవంతం, సురక్షితమైన డిజిటల్ ప్రయాణాన్ని అనుభవించండి. సురక్షితమైన ఞ= ఆధారిత ఆధార్ షేరింగ్ నుండి మెరుగైన గోప్యతా నియంత్రణలు, ఆధార్ సేవలకు నిరంతరాయ యాక్సెస్ వరకు.. మీ డిజిటల్ గుర్తింపు అనుభవాన్ని సరళతరం చేయడానికి ఈ కొత్త యాప్ రూపొందించబడింది. ఆధార్ యాప్‌ను ఇప్పుడే డౌన్‌లోడ్ చేసుకోండి" అంటూ యూఐడీఏఐ పేర్కొంది.క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే..ఈ ఏడాది జనవరి 28న ఆధార్ యాప్ కొత్త వెర్షన్‌ను కేంద్రం విడుదల చేసింది. ఇందులో మరిన్ని ఫీచర్లను జోడించింది. ఈ యాప్‌లో మీరు ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా వివరాలను అప్డేట్ చేసుకోవచ్చు. అంతేకాకుండా మీ ఆధార్‌లో ఏ వివరాలు అయితే అవసరమో వాటిని మాత్రమే ఇతరులతో షేర్ చేసుకోవచ్చు. గతంలో ఆధార్ కార్డులను డిజిటల్‌గా నిల్వ చేసుకునేందుకు ఎంఆధార్ యాప్ ఉపయోగించేవారు. అయితే ఈ యాప్ ద్వారా ఎలాంటి సమాచారాన్ని అప్డేట్ చేసుకోవడం కుదరదు. కొత్త ఆధార్ యాప్‌లో అన్నీ సేవలు ఒకేచోట లభిస్తున్నాయి. దీంతో కోడ్ గుర్తింపు ధృవీకరణ ఫీచర్ అందుబాటులో ఉంది. అంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఆధార్ ధృవీకరణ పూర్తవుతుంది. దీంతో మీరు జిరాక్స్ కాపీ ఇవ్వాల్సిన అవసరం లేకుండా ఆధార్ యాప్‌లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయవచ్చు. మీరు సిమ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఓపెనింగ్, హోటళ్లు, దేవాలాయాల్లో అవసరమైన చోట సులువుగా ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయొచ్చు.

## ప్రైవేట్ జాబ్ చేస్తూ ఈ నెలలో రిటైర్ అవుతున్నారా?




ప్రైవేట్ రంగంలో పనిచేసే లక్షలాది మంది ఉద్యోగులకు పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత ఒక పెద్ద ఆందోళనగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జీవితాంతం స్థిరమైన పెన్షన్ హామీ లేకపోవడంతో, వృద్ధాప్యంలో ఆదాయం ఎలా వస్తుందనే ప్రశ్న చాలా మందిని కలవరపెడుతుంది. అయితే ప్రతి నెలా జీతం నుండి ౖాఖీ కట్ అవుతున్న ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (జూఖీూ) ఆధ్వర్యంలోని ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ (జుూ) ఒక ముఖ్యమైన భరోసాను అందిస్తోంది.చాలామంది ఉద్యోగులు ౖాఖీలో జమయ్యే మొత్తం పదవీ విరమణ సమయంలో ఒకేసారి లభిస్తుందని మాత్రమే భావిస్తారు. కానీ ఇందులో ఒక కీలక అంశం జుూ. ఉద్యోగి జీతం నుంచి కట్ అయ్యే ౖాఖీతో పాటు, యజమాని చెల్లించే వాటాలో ఒక భాగం జుూ ఖాతాలో జమ అవుతుంది. ఈ మొత్తం ఉద్యోగి పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్ రూపంలో అందుతుంది. ఈ పెన్షన్ పొందడానికి కనీసం 10 సంవత్సరాల పెన్షన్‌కు అర్హత గల సర్వీస్ పూర్తి చేయాలి. అలాగే పూర్తి పెన్షన్ ప్రయోజనం పొందాలంటే ఉద్యోగి వయస్సు 58 సంవత్సరాలు పూర్తి కావాలి.ఇక్కడ పెన్షన్ అర్హత గల జీతం విషయంలో ఒక ముఖ్యమైన నిబంధన ఉంది. జూఖీూ ప్రస్తుత నియమాల ప్రకారం.. పెన్షన్ లెక్కించేందుకు గరిష్ట జీత పరిమితి నెలకు రూ.15,000 మాత్రమే. అంటే ఉద్యోగి బేసిక్ జీతం ఎంత ఎక్కువగా ఉన్నా, పెన్షన్ మాత్రం రూ.15,000 ఆధారంగానే లెక్కించబడుతుంది. ఉదాహరణకు కన్నయ్య అనే ఉద్యోగి మే 2026లో పదవీ విరమణ చేస్తున్నారని, అతను మొత్తం 50 సంవత్సరాలు జుూ కాంట్రిబ్యూషన్ చేశాడని అనుకుందాం. అప్పుడు అతని పెన్షన్ లెక్కింపు ఇలా ఉంటుంది: (15,000 ఐ 50)) 70 = రూ.10,714 (సుమారుగా). అంటే కన్నయ్యకు పదవీ విరమణ తర్వాత ప్రతి నెలా సుమారు రూ.10,714 పెన్షన్ వస్తుంది.అయితే ఈ పథకంలో వయస్సు కీలక పాత్ర పోషిస్తుంది. ఉద్యోగి 58 ఏళ్లు పూర్తి కాకముందే పెన్షన్ తీసుకోవాలని నిర్ణయిస్తే, ప్రతి సంవత్సరం 4 శాతం చొప్పున పెన్షన్‌లో కోత పడుతుంది. ఉదాహరణకు 50 ఏళ్ల వయస్సులోనే పెన్షన్ ప్రారంభిస్తే, మొత్తం పెన్షన్‌లో గణనీయమైన తగ్గుదల ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందువల్ల జూఖీూ-జుూ పథకం ప్రైవేట్ ఉద్యోగులకు వృద్ధాప్యంలో కనీస స్థిర ఆదాయాన్ని అందించే ఒక ముఖ్యమైన ఆర్థిక రక్షణగా మారుతోంది.

## మీరు మొదటిసారి గృహ రుణం తీసుకుంటున్నారా? దరఖాస్తు చేసే ముందు ఈ కీలక విషయాలు తెలుసుకోండి..!



తొలిసారిగా మీ కలల ఇంటిని లేదా ఫ్లాట్‌ను కొనుగోలు చేయడానికి గృహ రుణాలు ఒక ముఖ్యమైన ఆర్థిక సాధనం. అయితే బ్యాంకు నుండి ఈ రుణాన్ని సులభంగా పొందాలంటే మీరు కొన్ని అర్హతలు, నియమాలు, ముఖ్యమైన నియమ నిబంధనల గురించి తెలుసుకోవాలి. గృహ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారి వయస్సు 21 నుండి 65 సంవత్సరాల మధ్య ఉండాలి. తక్కువ వయస్సులో దరఖాస్తు చేసుకోవడం వల్ల మీరు 30 సంవత్సరాల వరకు దీర్ఘకాలిక కాలపరిమితితో రుణం పొందవచ్చు. దీనివల్ల మీ నెలవారీ జువీ× ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది.ఉద్యోగులకు కనీసం 2 సంవత్సరాల పని అనుభవం, ప్రస్తుత సంస్థలో కనీసం 1 సంవత్సరం పని అనుభవం ఉండటం తప్పనిసరి. మరోవైపు స్వయం ఉపాధి పొందుతున్నవారు లేదా వ్యాపారవేత్తల విషయంలో వ్యాపారం కనీసం 3 సంవత్సరాల పాతదై ఉండాలి. స్థిరమైన ఆదాయాన్ని కలిగి ఉండాలి. మొదటిసారి రుణం పొందడంలో సిబిల్ స్కోర్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీకు 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే బ్యాంకులు మిమ్మల్ని నమ్మదగినవారిగా పరిగణిస్తాయి. దీనివల్ల రుణం చాలా త్వరగా, తక్కువ వడ్డీ రేటుకు ఆమోదం పొందే అవకాశాలు పెరుగుతాయి.బ్యాంకులు దరఖాస్తు చేసుకున్న ఆస్తి పూర్తి విలువను రుణంగా ఎప్పుడూ ఇవ్వవు. సాధారణంగా ఆస్తి మార్కెట్ విలువలో గరిష్టంగా 80 నుండి 90 శాతం వరకు రుణం లభిస్తుంది. మిగిలిన 10 నుండి 20 శాతాన్ని దరఖాస్తుదారుడే స్వయంగా చెల్లించాల్సి ఉంటుంది. మీరు కొనుగోలు చేస్తున్న ఇల్లు లేదా ఫ్లాట్ చట్టపరమైన యాజమాన్యం పూర్తిగా చెల్లుబాటులో ఉండాలి. ప్రభుత్వ ఆమోదిత ప్రణాళిక, అన్ని చట్టపరమైన పత్రాలు సరిచూసి బ్యాంకు ప్రతినిధులచే ఆస్తి మార్కెట్ విలువ నిర్ధారించిన తర్వాతే రుణం ఆమోదం పొందుతుంది.రుణం ఇచ్చే ముందు బ్యాంకు మీ ప్రస్తుత ఆదాయానికి ఇతర ఖర్చులకు మధ్య ఉన్న నిష్పత్తిని చూస్తుంది. నిబంధనల ప్రకారం.. మీ మొత్తం నెలవారీ ఆదాయంలో 50 శాతాన్ని రుణానికి సంబంధించిన వ్యక్తిగత ఆదాయంగా (జుూ×) ఖర్చు చేయకూడదు. ఒకవేళ మీ ఒక్కరి ఆదాయం రుణ అర్హత కంటే తక్కువగా ఉంటే మీరు కుటుంబ సభ్యునితో కలిసి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మీ ఇద్దరికీ ఉమ్మడి ఆదాయం ఉంటే బ్యాంకు నుండి పెద్ద మొత్తంలో రుణం పొందడం చాలా సులభం అవుతుంది. సరైన పత్రాలతో రుణాన్ని వేగంగా పొందవచ్చు. రుణ దరఖాస్తుతో పాటు ఉద్యోగులు పాన్, ఆధార్ కార్డు, 3 నెలల జీతం స్లిప్‌లు, ఫారం 16 సమర్పించడం తప్పనిసరి. అలాగే వ్యాపారవేత్తలు 2 నుండి 3 సంవత్సరాల ఆదాయపు పన్ను రిటర్న్‌లను సమర్పించాల్సి ఉంటుంది.

బుధవారం,
మే, 27, 2026

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక





## సోషల్ మీడియాను ఊపేస్తున్న టాలీవుడ్ హీరోయిన్ లేటెస్ట్ ఫోటోషూట్..

టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యంగ్ బ్యూటీ రాశి సింగ్ (). సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ, తాజాగా షేర్ చేసిన కొన్ని

సాంప్రదాయ గ్లామరస్ ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. పచ్చటి రంగు చీరలో, దానికి తగ్గ హెవీ జ్యువెలరీ , మినిమల్ మేకప్‌తో ఆమె ఇచ్చిన ఫోజులు అభిమానులను కట్టిపడేస్తున్నాయి. క్లాసీ లుక్‌తో పాటు తనదైన గ్లామర్‌ను జోడించి ఆమె చేసిన ఈ ఫోటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో తెగ వైరల్ అవుతోంది. ఎయిర్ హోస్టెస్ నుండి వెండితెర వరకు: రాశి సింగ్ సినీ ప్రయాణం ఛత్తీస్‌గఢ్‌లోని భిలాయ్‌లో జన్మించిన రాశి సింగ్ చిన్నతనం నుంచే నటి కావాలని కలలు కన్నారు. అయితే, ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ఆమె 18 ఏళ్ల వయసులోనే ఎయిర్ హోస్టెస్ గా తన వృత్తిని ప్రారంభించారు. ఆ ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు మారడం ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. ఉద్యోగంలో ఎంత సంతోషంగా ఉన్నా, నటనపై ఉన్న మక్కువతో రిస్క్ తీసుకుని ఉద్యోగాన్ని వదిలేసి టాలీవుడ్ లో ప్రయత్నాలు మొదలుపెట్టారు. 2021లో ఆది సాయికుమార్ సరసన 'శశి' (ఝుంప్రలు) చిత్రంతో రాశి సింగ్ తెలుగు ఇండస్ట్రీలోకి కథానాయికగా అడుగుపెట్టారు. మొదటి సినిమాలో భాష తెలియకపోయినా, ఎంతో కష్టపడి డైలాగ్స్ నేర్చుకుని తన నటనతో మంచి మార్కులు కొట్టేసారు. అయితే, ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించాలనే ఉద్దేశ్యంతో ఆమె 18 ఏళ్ల వయసులోనే ఎయిర్ హోస్టెస్


గా తన వృత్తిని ప్రారంభించారు. ఆ ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌కు మారడం ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. ఉద్యోగంలో ఎంత

## ఆమె నా షర్ట్ పట్టుకొని.. చెడామడా తిట్టేసింది..



వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారారు. కామెడీ హీరోగా కెరీర్ మొదలు పెట్టిన నరేష్, సీరియస్ సినిమాలతోను ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఇటీవలే నరేష్ నటించిన సినిమాలు మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. ఎన్నో వైవిధ్యమైన సినిమాలు చేసిన నరేశ్ కెరీర్ లో వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ సినిమా కితకితలు. అల్లరి నరేష్, గీతాసింగ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన హాస్యభరిత చిత్రం కితకితలు తెలుగు ప్రేక్షకులను అలరించింది. ఈ చిత్రం విడుదలైన తర్వాత సాధించిన విజయం, దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాలను నరేష్ గతంలో ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ చిత్రంలో గీతాసింగ్ వంటి నటిని హీరోయిన్‌గా తీసుకోవడం పట్ల మొదట తన తండ్రి, చిత్ర నిర్మాతతో సహా అనేకమందికి సందేహాలు కలిగాయని నరేష్ వెల్లడించారు. ఆ సమయంలో తాను కొన్ని హిట్స్‌లో ఉన్నందున, ఈ సబ్జెక్ట్, హీరోయిన్ ఎంపికపై ప్రశ్నలు ఒక ఐశ్వర్యా రాయ్ లాంటి భార్యను కోరుకునే వ్యక్తికి కల్పనారాయ్ లాంటి భార్య వస్తే ఎలా ఉంటుంది అనేదేనని నరేష్ వివరించారు. చిత్ర యూనిట్ లో కొంతమందిలో భయం ఉన్నప్పటికీ, నరేష్ తండ్రి కథపై పూర్తి నమ్మకం ఉంచారు. అయినప్పటికీ, బడ్జెట్ విషయంలో చాలా కట్టుదిట్టంగా వ్యవహరించారు. మొదట మూడు కోట్ల బడ్జెట్ అనుకున్నప్పటికీ, బయటి వారి సందేహాలు, "ఈ సినిమా ఆడుతుందా? లావు హీరోయిన్‌ను పెడితే ఎవరు చూస్తారు?" వంటి ప్రశ్నలతో బడ్జెట్‌ను 80-90 లక్షలకు తగ్గించారట. సినిమా షూటింగ్‌ను కూడా సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే నిర్వహించి, వారాంతాల్లో సెలవులు ఇచ్చారట. ఈ కట్టుదిట్టమైన బడ్జెట్‌తో తెరకెక్కిన కితకితలు సినిమా అంచనాలకు మించి ఎనిమిది కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి అద్భుత విజయం సాధించింది. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. గీతాసింగ్‌కు ఈ చిత్రం జీవితకాల గుర్తింపును తెచ్చిపెట్టిందని నరేష్ అన్నారు. ఈ రోజుకీ ఆమె ఎక్కడ కనిపించినా ప్రజలు ఆమెను కితకితలు హీరోయిన్‌గానే గుర్తిస్తారని, ఆమె అంతకు ముందు అనేక సినిమాలు చేసినప్పటికీ, ఈ చిత్రమే ఆమెకు నిజమైన "క్లెయిమ్ టు ఫేమ్" అని నరేష్ తెలిపారు. గీతాసింగ్ నటనకు, అంకితభావానికి నరేష్ ప్రశంసలు కురిపించారు. ఆమె సినిమా కోసం డబ్బింగ్ స్వయంగా చెప్పుకోవడంతో పాటు ఎంతో కష్టపడ్డారని, సినిమాలో నరేష్‌కంటే ఎక్కువ డైలాగులు ఆమెకే ఉన్నాయని గుర్తు చేశారు.

## ఆ రోజు నన్ను చూసి అందరూ నవ్వారు




టాలీవుడ్ కింగ్ నాగార్జున గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. స్టార్ హీరోగా రాణిస్తున్న నాగార్జున ఎన్నో సూపర్ హిట్స్ అందుకున్నారు. అలాగే ఆయన కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించారు నాగార్జున. లవర్ బాయ్, యాక్షన్ హీరో, రొమాంటిక్ హీరో, భక్తి చిత్రాల నటుడిగా నటించి మెప్పించారు. హీరోగానే కాదు నిర్మతగాను సినిమాలు చేసి సక్సెస్ అయ్యారు నాగార్జున. హీరోగానే సినిమాలు చేస్తున్న నాగార్జున ఇప్పుడు విలన్ గా నటిస్తూ మెప్పిస్తున్నారు నాగార్జున. ధనుష్ నటించిన కుబేర సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతో నాగ్ తన నటనతో మరోసారి మెప్పించారు. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన కూలి సినిమాలో విలన్ గా నటించి అదరగొట్టారు నాగ్.కూలీ సినిమాలో అందరిని డామినేట్ చేశారు నాగ్.. ప్రస్తుతం నాగార్జున తన 100వ సినిమా పనిలో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాపై నాగ్ అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ సినిమా కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే నాగార్జున ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తన స్కూల్ డేస్, హీరోగా ఎదిగిన విధానం, ఎదుర్కున్న సమస్యల గూరించి పంచుకున్నారు. కాగా నాగార్జున మాట్లాడుతూ..

చిన్నతనం నుంచి హీరో అవుతానని ఎప్పుడూ అనుకోలేదని నాగ్ అన్నారు. తమ కుటుంబం చాలా చిన్న వయసులోనే హైదరాబాద్‌కు వచ్చేసిందని, ఇక్కడే చదువు పూర్తిచేశానని తెలిపారు. అయితే స్కూల్ డేస్‌లో స్టార్ హీరో అక్కినేని నాగేశ్వరావు కుమారుడిననే కారణంతో ఎలాంటి ప్రత్యేక గుర్తింపు స్కూల్‌లో నాకు రాలేదు. అలాగే నేను చదువుల్లో టాప్ కూడా కాదు ఎదో మాములుగా చదువుతాను. అలాగే ఆయన మాట్లాడుతూ.. 5 తరగతిలో చదువుతున్న సమయంలో స్కూల్ డ్రామాలో తనకు ఆడవేషం వేయించారని తెలిపారు. నాగార్జున లేడీ గెటప్ లో ఉన్న నన్ను చూసి అందరూ నన్ను చూసి నవ్వారు. నాకు చాలా సిగ్గేసింది. ఆ రోజు తర్వాత మళ్లీ డ్రామాల జోలికి వెళ్లలేదు" అంటూ సరదగా పంచుకున్నారు నాగార్జున. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



ప్రపంచ ప్రఖ్యాత డిజైనర్ ప్రబల్ గురుంగ్ రూపొందించిన ప్రత్యేకమైన గౌనులో మెరిసిపోయింది రష్మిక. కేట్ హడ్సన్, ఎయిజా గొంజాలెజ్ వంటి హాలీవుడ్ స్టార్లకు డిజైన్లు చేసిన ప్రబల్ గురుంగ్ చేతిలో రూపుదిద్దుకున్న ఈ నల్లటి సీక్విన్డ్ గౌను ఆమెకు అదిరిపోయే లుక్ ఇచ్చింది. స్ట్రాప్‌లెస్ డిజైన్‌తో కూడిన ఈ గౌనుపై ఉన్న పూల అలంకరణలు ఆమెకు రాజసం ఉట్టిపడేలా చేశాయి. జుట్టును సున్నితమైన తరంగాల వలె స్టైల్ చేసుకుని, మెరిసే మేకప్‌తో ఆమె వేదికపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మెడలో ధరించిన విలువైన రత్నాల నెక్లెస్ ఆమె అందానికి మరింత వన్నె తెచ్చింది. నలుపు రంగు స్టైలెట్టోలతో తన లుక్‌ను పరిపూర్ణం చేసింది. భారతీయ ప్రతినిధిగా యానిమే ప్రపంచంలో..

టోక్యోలోని గ్రాండ్ ప్రిన్స్ హోటల్ షిన్ తకనావాలో జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఆమె పాలుపంచుకున్నారు. 'బ్లాక్ పాంథర్' ఫేమ్ విన్‌స్టన్ డ్యూక్‌తో కలిసి 'బెస్ట్ యానిమేషన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును అందించడం విశేషం. ఈ విభాగం ఈ రాత్రికి అత్యంత ఆసక్తికరమైన అంశంగా నిలిచింది. విన్‌స్టన్‌తో ఆమె చేసిన సరదా సంభాషణలు, వేదికపై ఆమె ప్రదర్శించిన ఆత్మవిశ్వాసం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. యానిమే సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్, సంగీతం, కథనాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ఇప్పుడు భారత్ కూడా ఈ ఆసియా పాప్ సంస్కృతిలో భాగస్వామి అవుతోంది. తనకు యానిమే అంటే ఉన్న మక్కువను ఇప్పటికే పలు సందర్భాల్లో వెల్లడించిన రష్మిక భారత్‌కు, జపాన్‌కు మధ్య ఉన్న సాంస్కృతిక వారధిగా వ్యవహరిస్తోంది. తనదైన నటనతోనే కాకుండా, అంతర్జాతీయ వేదికలపై భారతీయతను చాటిచెబుతున్న ఆమె ప్రయాణం యువతకు ఎంతో స్ఫూర్తినిస్తోంది. ఇలాంటి మరిన్ని అంతర్జాతీయ వేదికలపై మన తారలు మెరవాలని సినీ ప్రేమికులు కోరుకుంటున్నారు.

## టోక్యో వేదికపై తళుక్కుమన్న తెలుగింటి కోడలు

## పెద్ది మ్యూజిక్ లాంచ్‌లో మెరిసిన అందాల తార..



భూపాల్?లో జరిగిన పాన్? ఇండియా సినిమా 'పెద్ది' ఈవెంట్?లో ప్రముఖ డిజైనర్ అనామికా ఖన్నా ప్రత్యేకంగా రూపొందించిన డీప్ పర్పుల్ లెహంగా సెట్‌లో కనువిందు చేశారు జాన్వీ కపూర్?. ఈ దుస్తులు భారతీయ హస్తకళా నైపుణ్యానికి, ఆధునిక నిర్మాణ శైలికి మధ్య ఉన్న చక్కని సమతుల్యతను ప్రతిబింబించాయి. సెలబ్రిటీ స్టైలిస్ట్ మేగన్ కన్సెసియో పర్యవేక్షణలో సిద్ధమైన ఈ లుక్‌లో పర్పుల్ కలర్ బ్లౌజ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్లాసిక్ రౌండ్ నెక్, మోచేతి వరకు ఉన్న స్లీవ్స్‌తో ఆ టాప్‌ను అత్యంత శ్రద్ధగా కుట్టారు. ముఖ్యంగా బ్లౌజ్ అంతటా సీక్విన్లు, జరీ ఎంబ్రాయిడరీ, స్వచ్ఛమైన తెల్లటి పూసలతో చేసిన కళాత్మక వర్క్ ఆమె అందాన్ని రెట్టింపు చేసింది.

దానికి తగ్గట్టుగా హై వేస్టెడ్ ఏ-లైన్ లెహంగా స్కర్ట్, గోల్డ్ జరీ వర్క్‌తో మెరిసిపోతూ అద్భుతంగా ఉంది. మృదువైన షిఫాన్ దుపట్టాను ఒక భుజంపై పిన్ చేసి, వీపు మీదుగా నడుముకు కుచ్చులలా దోపిన విధానం ఆమెకు రాయల్ లుక్‌ను ఇచ్చింది. ఏ దుస్తులైనా సరే సునాయాసంగా ధరించగల ఆమె ప్రత్యేకత, ఈ వేదికపై స్పష్టంగా కనిపించింది. రాజసం ఉట్టిపడే ఆభరణాల మెరుపుతన రూపాన్ని మరింత రాజసంగా తీర్చిదిద్దుకోవడానికి మహేష్ నోతందాస్ కలెక్షన్ నుంచి సంప్రదాయ ఆభరణాలను ఎంచుకున్నారు. సాధారణంగా తను ధరించే సున్నితమైన చోకర్లకు భిన్నంగా, భారీ డిజైన్ కలిగిన బంగారు నెక్లెస్‌ను మెడలో అలంకరించుకున్నారు. రత్నాలతో పొదగబడి, ముత్యాల జలపాతంలో వేలాడుతున్న ఆ నెక్లెస్ అందరి దృష్టిని ఆకర్షించింది. బ్లౌజ్‌కు అమర్చిన ముత్యాల పతకాలు ఛాతీ భాగం వరకు వేలాడుతూ ప్రత్యేక అట్రాక్షన్‌గా మారాయి. చెవులకు అందమైన జుంకీలు, చెవి పైభాగం వరకు ఉండే కన్ ఫూల్, అరచేతి నుంచి వేళ్ల వరకు వ్యాపించే హాత్ ఫూల్, వేలికి భారీ రింగ్ ధరించి జాన్వీ ఈవెంట్‌కు స్పెషల్

## ఆ పాట అలా రాయకుండా ఉంటే బాగుండేది అనిపించింది.



సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి ఒకానొక సందర్భంలో తన పాటల రచనపై చేసిన ఆత్మ విమర్శ, నిరంతర ఎదుగుదల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది. తన సుదీర్ఘ రచనా ప్రస్థానంలో "ఈ పాట ఇలా రాయకుండా ఉంటే బాగుండేది" అని తనకు అనిపించిన సందర్భాలు ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా స్పందించారు. అనుభవం పెరుగుతున్న కొద్దీ తన భావాలు స్థిరపడుతున్నాయని, అప్పుడు గతంలో తాను తెలిసిగాని తెలియకగాని బాధ్యతారహితంగా వ్యవహరించి ఉంటానా అని వెనక్కి వెళ్లి చూసుకుంటానని ఆయన వివరించారు. ప్రేక్షకులు ఒక పాటను మెచ్చుకున్నప్పుడు, అది కేవలం కవి ప్రతిభకు మాత్రమే కాకుండా, వారి స్వంత అభిరుచికి ఇచ్చిన మన్నన అని సిరివెన్నెల స్పష్టం చేశారు. "మీరు మొట్టమొదట తెలుసుకోవాల్సింది మీరు ఎప్పుడు మెచ్చుకున్నా, మీరు ఎప్పుడు ఒక గౌరవాన్ని ఇచ్చినా అది మీ అభిరుచికి మీరు ఇచ్చిన మెప్పుదల" అని ఆయన అన్నారు. అభిరుచిని గుర్తించి, దానిని పెంచుకోగలగడమే ముఖ్యమని ఆయన భావించారు. తన రచనలు ప్రశంసలు అందుకోవడంతో పాటు, నిర్మాణాత్మక విమర్శలను కూడా ఆహ్వానించాలనే ఉద్దేశాన్ని తెలియజేశారు. ఒకానొక పాటలో "సెల్ ఫోన్ లో సొల్లు కారుస్తూ" అనే వాక్యం తనను చాలా చికాకు పెట్టిందని, అలాంటి వాక్యం ఉన్న పాట పెద్ద హిట్ కావడం విచిత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ వాక్యంపై ఎవరూ తనను ప్రశ్నించకపోవడం పట్ల ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "నీకేం పోయేకాలం రా ఇలా రాసావ్ అని అడగాలి కదా మీరు" అని ప్రేక్షకులను ఉద్దేశించి అన్నారు. తాను ఆ వాక్యాన్ని రాయకపోయినప్పటికీ, అలాంటి పదజాలం పట్ల సమాజంలో విమర్శ లేకపోవడం పట్ల ఆయన ఆవేదన చెందారు. ప్రాంతాలను బట్టి పదాలకు అర్థాలు మారుతాయని, ఒక ప్రాంతంలో సాధారణమైన పదం మరొక ప్రాంతంలో బూతుగా భావించబడవచ్చని ఆయన వివరించారు. తెలియకుండా జరిగే ఇలాంటి తప్పులు రచనా ప్రస్థానంలో ఉంటాయని ఆయన అంగీకరించారు.

Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangana - 509209, Publisher, Owner And Printer, Gundur Shyam ,
Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com Ph 9441946907